తెలంగాణ

# తెలుగు-వెలుగు

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రతిక్షణం ప్రజల పక్షం




ఆదివారం డిసెంబర్ 28 2025 | సంపుటి :03 | సంచిక :177 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## అది ఒక పథకం మాత్రమే కాదు..

### పేదల పని హక్కు



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకురావడంపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. దీనిని పేద ప్రజలపై జరిగిన దాడిగా పేర్కొన్నారు. ఎంజీ నరేగా కేవలం ఒక పథకం మాత్రమే కాదని..పేదల పని హక్కు అని పేర్కొన్నారు. సంబంధిత మంత్రులను సంప్రదించకుండా, ప్రధాని నరేంద్ర మోదీ సొంతంగా ఈ నిర్ణయం తీసుకున్నారని..

## వాళ్లు కలుస్తారని 'సిక్స్త్ సెన్స్' చెప్పింది:

### అత్యాచార కేసులో సుప్రీం వ్యాఖ్యలు

ఓ అత్యాచార కేసులో దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. అత్యాచార కేసులో దోషిగా తేలిన వ్యక్తి, బాధితురాలు ముందు ఏకాభిప్రాయంతోనే ఉన్నారని.. ఆ తర్వాత వారి మధ్య వచ్చిన విభేదాల వల్ల అతడిపై కేసు నమోదు చేసినట్లు గమనించామని న్యాయమూర్తులు జస్టిస్ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్రశర్మలతో కూడిన ధర్మాసనం తెలిపింది.



# జిల్లాల పునర్విభజనపై ప్రజాభిప్రాయానికి పెద్దపీట

- నెల్లూరు జిల్లాకే గూడూరును కేటాయించాలని నిర్ణయం
- నక్కపల్లి డివిజన్ బదులుగా అడ్డరోడ్డు జంక్షన్
- మార్కాపురం జిల్లాకు దొనకొండ, కురిచేడు మండలాలు
- సీఎం చంద్రబాబు కీలక సూచనలు



:జిల్లాల పునర్విభజనపై సీఎం చంద్రబాబు కీలక సూచనలు చేశారు. ఈ సమావేశంలో ప్రజాభిప్రాయానికే పెద్దపీట వేశారు. జిల్లాల పునర్విభజనలో కొద్దిపాటి మార్పు చేర్పులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజనపై మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఈరోజు సమావేశంలో 927 అభ్యంతరాలు, సూచనలపై సీఎం సుదీర్ఘంగా చర్చించారు. ఈ నేపథ్యంలో నెల్లూరు జిల్లాకే గూడూరును కేటాయించాలని నిర్ణయం తీసుకున్నారు. నక్కపల్లి డివిజన్ బదులుగా అడ్డరోడ్డు జంక్షన్, మార్కాపురం జిల్లాకు దొనకొండ, కురిచేడు మండలాలు ఇవ్వాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఈ నెల 31న తుది నోటిఫికేషన్‌ను ఏపీ సర్కార్ జారీ చేయనుంది. అయితే, జిల్లాల పునర్విభజనపై ప్రాథమిక నోటిఫికేషన్‌ను నవంబరు 27వ తేదీన ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే.

పేజి 2లో ▶

# రాష్ట్రాభివృద్ధికి వైకాపా ఆటంకం

- జంతుబలులతో ఉన్మాదం
- బర్త్‌డే రోజు ఇదేనా చేసేది
- ఏ ఒక్కరినీ జగన్ ఎందుకు మందలించలేదు
- రాజకీయం ముసుగులో ఉన్మాదం సహించేది లేదు
- హోంమంత్రి అనిత ఘాటు హెచ్చరిక



2లో

## డ్రగ్స్ కేసులో నిర్లక్ష్యం ఎందుకు?

- అకున్ సబర్వాల్‌ను తిరిగి నియమించండి
- మాజీ సిఎస్ సోమేశ్ కుమార్‌ను విచారించండి
- రాష్ట్రం తీరుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం



2లో

## జిల్లాలో 40కి టమాటా కిలో



జిల్లాలో టమోటా ధరలు ఆశాజనకంగా పలుకుతున్నాయి. వారం రోజులుగా కక్కలపల్లి టమోటా మార్కెట్లో కిలో గరిష్ఠ ధర రూ.40కిపైగానే పలుకుతున్నాయి.

2లో

## వైకుంఠద్వార దర్శనాలకు విస్తృత ఏర్పాట్లు:

# తితిదే అదనపు ఈవో



తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబర్ 30 నుంచి జనవరి 8వ తేదీ వరకు నిర్వహించనున్న వైకుంఠద్వార దర్శనాలకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని విస్తృత ఏర్పాట్లు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలిపారు. శనివారం ఆయన తిరుమలలోని శిలాతోరణం వద్ద నుంచి దర్శన క్యూలైన్లను అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. క్యూలైన్లలో తాగునీరు, అన్న ప్రసాదం పంపిణీ ఏర్పాట్లను పరిశీలించారు. వైకుంఠద్వార దర్శనాల నేపథ్యంలో భక్తుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని క్యూలైన్లలో పలు మార్పులు చేపట్టినట్లు చెప్పారు.

పేజి 2లో

## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన

ఏడాది తరవాత పోలీసుల ఛార్జ్‌షీటు



2లో

23మందిపై అభియోగాలు..ఎ11గా నటుడు అల్లు అర్జున్

## కార్మికులపై కక్ష కట్టినట్లుగా సీఎం వ్యవహారం: హరీశ్‌రావు



2లో

- డిపెండెంట్ ఉద్యోగాలపై విమర్శ: సింగరేణి కార్మికుల డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని, మెడికల్ బోర్డును వెంటనే ఏర్పాటు చేసి కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## ఈ ఏడాది హైదరాబాద్ నగరంలో నేరాలు 15 శాతం తగ్గాయి:



హైదరాబాద్: నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించామని హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ అన్నారు. ఆపరేషన్ కవచ్, డ్రోన్ల వినియోగంలో ముందున్నట్లు తెలిపారు. తెలంగాణలో అడుగుపెట్టేందుకు ఇతర రాష్ట్రాల నేరగాళ్లు భయపడుతున్నారని చెప్పారు. 2025 వార్షిక నేర నివేదికను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు."సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నాం. ఈ ఏడాది హైదరాబాద్ నగరంలో నేరాలు 15 శాతం తగ్గాయి.

పేజి 2లో

## రాయచోటి మార్పుపై ఎవరూ ఆందోళన చెందవద్దు

### : మంత్రి మండిపల్లి



రాయచోటి: రాయచోటి మార్పుపై ఎవరూ ఆందోళన చెందవద్దని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. " సీఎం చంద్రబాబు ఇంకా నిర్ణయం తీసుకోలేదు. విజయవాడ వెళ్లి సీఎంను ఒప్పించేందుకు ప్రయత్నిస్తా. అన్నమయ్య జిల్లా కేంద్రంగానే రాయచోటి ఉండేలా కృషి చేస్తా. ప్రజల కోసమే పనిచేసే ప్రభుత్వం ఇది" అని మండిపల్లి అన్నారు.

పేజి 2లో

# సంపాదకీయం

## గాంధీ పథమా లెనిన్ మార్గమా

అహింసా ప్రవక్త మహాత్ముడు, అక్టోబర్ విప్లవ నిర్మాత లెనిన్ చింతనా ధోరణులలోని తారతమ్యాలను నిశితంగా విశ్లేషించిన, సాద ృశ్యాలను ఎత్తిచూపిన వంద సంవత్సరాల నాటి ఒక ఆసక్తికరమైన పుస్తకాన్ని నేను ఇటీవల చదివాను. ‘లెనిన్ అండ్ గాంధీ’ అనేది ఆ పుస్తకం శీర్షిక. గ్రంథకర్త ఆస్ట్రియన్ రచయిత, చరిత్రకారుడు రెనే ఫ్యులోప్ మిల్లర్ (1891 %--%1963). తొలుత ఫ్రెంచ్ భాషలో ప్రచురితమైన ఈ పుస్తకం 1927లో ఆంగ్లంలోకి అనువదితమయింది.

గాంధీ, లెనిన్‌లు సమకాలికులు. ఆరునెలల తేడాతో వారు ఈ ప్రపంచంలోకి ప్రవేశించారు. ఇరువురూ మధ్యతరగతి కుటుంబాలలో జన్మించారు. పేదరికం, అన్యాయాల నుంచి మానవకోటిని విముక్తం చేయాలనే ప్రగాఢ ఆకాంక్ష వారి జీవితాలను విలక్షణంగా నడిపించింది. లెనిన్ తన రచనలలో కనికరం లేని కఠిన వాదనలు చేసేవారు. గాంధీ ప్రజా జీవితంలోనూ, వ్యక్తిగత జీవితంలోనూ చాలా నాగరీకంగా వ్యవహరించేవారు. మరో ముఖ్యమైన తేడా%--% లెనిన్ హింసను ఆరాధించి హింసాత్మక పద్ధతులను అనుసరించారు. అహింసకు అంకితమయిన ఉదాత్తుడు గాంధీజీ. మనసా వాచా కర్మణా అహింసావాది.

నాకు తెలిసినంతవరకు గాంధీ, లెనిన్‌ల భావజాలాలను తులనాత్మకంగా పరిశీలించిన తొలి రచయిత బొంబాయి కమ్యూనిస్టు శ్రీపాద్ అమ ృత్‌డాంగే (1899%--%1991). 1921లో ఆయన ‘గాంధీ వర్సెస్ లెనిన్’ అనే ఒక చిన్న పుస్తకాన్ని రాశారు. ఈ కమ్యూనిస్టు సహజంగానే గాంధీ కంటే లెనిన్ వైపే మొగ్గారు. అయితే తన స్వదేశీయుడి భావాలు, ఆలోచనల పట్ల ఆసక్తి, సానుభూతిని నిలుపుకున్నారు. ‘గాంధీ, లెనిన్ సిద్ధాంతాలు ఆచరణాత్మక జీవితంలో సాకారమవ్వడం అసాధ్యం’ అని డాంగే వ్యాఖ్యానించారు.

డాంగే పుస్తకం వెలువడిన నాలుగు సంవత్సరాలకు హ్యారీ వార్డ్ (1873%--%1960) అనే అమెరికన్ మెథడిస్ట్ క్రైస్తవ పండితుడు 1925 ఏప్రిల్‌లో ‘ది వరల్డ్ టుమారో’ అనే జర్నల్‌లో ‘లెనిన్ అండ్ గాంధీ’ అనే వ్యాసాన్ని రాశారు. గాంధీ, లెనిన్ ఇరువురూ తమ మధ్యతరగతి నేపథ్యాన్ని అధిగమించి, తమ నిరాడంబర జీవనశైలుల ద్వారా సామాన్య మానవులతో తాదాత్మ్యమయ్యారని వార్డ్ పేర్కొన్నారు. వారి మధ్య వ్యత్యాసాలను వివరిస్తూ పీడకుల ఆధిపత్యాన్ని వారి హింసాత్మక పద్ధతులను మరింతగా అనుసరించడం ద్వారానే అధిగమించగలమని లెనిన్ విశ్వసించగా, ప్రత్యామ్నాయ పద్ధతులలో పీడకులపై విజయం సాధించగలమని గాంధీ భావించారు, ఆచరించారు’ అని వ్యారీ వార్డ్ రాశారు. లెనిన్, గాంధీల భావాలు, ఆదర్శాలు వారి వారి దేశాల చరిత్రలను మార్చడమే కాకుండా ప్రపంచ చరిత్రను మలుపు తిప్పాయని వార్డ్ అభిప్రాయడ్డారు.

1927లో ‘గాంధీ అండ్ లెనిన్’ను ప్రచురించిన రెనే మిల్లర్‌కు డాంగే, వార్డ్ రచనల గురించి తెలిసి ఉండే అవకాశం లేదు. అయితే ఆయన కూడా మొదటి ఇరువురు అభిప్రాయపడినట్టుగానే లెనిన్, గాంధీలు చరిత్ర గతిని మార్చివేశారని సునిశ్చితంగా విశ్వసించారు. రష్యాలో కార్మికులు, కర్షకుల మధ్య ద ృఢమైన, నిర్మాణాత్మక సంబంధాలను పెంపొందించేందుకు లెనిన్, భారత్‌లో హిందువులు%--%ముస్లింల మధ్య సామరస్య సంబంధాలను నెలకొల్పేందుకు గాంధీ అనితర సాధ్యమైన క ృషి చేశారని మిల్లర్ పేర్కొన్నారు. దోపిడీకి తావులేని వర్గరహిత సమాజాన్ని స్థాపించడమనే లక్ష్యసాధనకు హింసాత్మక పద్ధతులను అనుసరించడం మినహా మరో మార్గం లేదని లెనిన్ విశ్వసించగా, ప్రతికూల పరిస్థితులలోనూ అహింసాత్మక, ప్రేమ పద్ధతులలో గాంధీ తన వ్యక్తిగత, రాజకీయ ప్రత్యర్థులపై పోరాడి చరిత్రాత్మక ఫలితాలు సాధించారని మిల్లర్ పేర్కొన్నారు.

హ్యారీ వార్డ్ వ్యాసం వెలువడిన ఒక సంవత్సరం అనంతరం, రెనే మిల్లర్ పుస్తకం ప్రచురణకు ఒక ఏడాది ముందు, అంటే 1926లో ఫిలిప్ స్ప్రాట్ (జననం 1902) అనే బ్రిటిష్ యువ కమ్యూనిస్టు భారత్‌కు వచ్చారు. ఈ దేశంలో కమ్యూనిస్టు విప్లవాన్ని పురిగొల్పడమే అతడి రాక లక్ష్యం. ఆస్ట్రియన్ మిల్లర్, అమెరికన్ వార్డ్ వలే స్ప్రాట్ రచయిత కాదు. అయితే లెనిన్ బాటలో నడిచేందుకు నిర?యించుకున్న క్రియాశీల వ్యక్తి. రెండు సంవత్సరాల పాటు భారత ఉపఖండమంతటా ఈ యువ కార్యకర్త పర్యటించారు. భారతీయ విప్లవకారులతో సంబంధాలను నెలకొల్పుకున్నారు. విప్లవ సాధ్యతకు గల అవకాశాలను చాలా నిశితంగా పరిశీలించారు. 1929 వేసవిలో స్ప్రాట్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. సహచర భారతీయ కామ్రేడ్లతో పాటు అతడినీ మీరట్ కుట్రకేసులో ముద్దాయిగా కోర్టు బోనులో నిలబెట్టారు. దాదాపు ఒక దశాబ్దం పాటు స్ప్రాట్ జైలు జీవితం గడిపారు. కారాగారవాసంలో భారతదేశ చరిత్ర, తాత్విక సంప్రదాయాలు, సాహిత్యం విస్త ృతంగా అధ్యయనం చేశారు. అంతకు ముందు ఇవన్నీ అతడికి పెద్దగా అవగాహన లేని అంశాలు. ఈ ప్రగాఢ అధ్యయనం మూలంగా లెనినిస్టు భావజాలం ఒకప్పుడు తనను అనుమతించినదానికంటే ఎక్కువ సహానుభూతితో గాంధీని అర్థం చేసుకునేందుకు స్ప్రాట్ ప్రయత్నించారు. జైలు నుంచి విడుదల అయిన వెంటనే సేవాగ్రామ్ వెళ్లి గాంధీజీని దర్శించారు. అనేక అంశాలపై మహాత్ముడితో మాటా మంతీ జరిపారు. ఆ సంభాషణల స్ఫూర్తితో పాటు గాంధీజీ రచనల నిశిత అధ్యయనం ఆధారంగా ఆ మహోన్నత భారతీయుని చింతనా ధోరణి, భావ విశిష్టత గురించి ‘%+ఘుఅస్త్రఅంఎ : ాాఅ ాఘుశ్రీఎంఅం%’ అనే పుస్తకాన్ని స్ప్రాట్ రాశారు. లెనిన్ విప్లవ తాత్వికత, గాంధీ మానవతా దార్శనికత మధ్య సమన్వయం సాధించేందుకు స్ప్రాట్ ప్రయత్నించారు. ‘గ్రామీణ భారతదేశంలో ప్రస్తుతం నెలకొనివున్న పరిస్థితులలో కోట్లాది ప్రజలను అనివార్యమైన దానికంటే ఒక్కరోజు పాటు అదనంగా వదిలివేసినా నేరం అవుతుంది. విదేశీ దురాక్రమణల ప్రమాదాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు రష్యన్లు మరింతగా దారిద్ర్యంలో కునారిల్లవలసి ఉన్నది. పాలనలో, సమాజ నిర్మాణంలో క్రూర పద్ధతులను అనుసరించవలసి ఉన్నది. సంప్రదాయ సోషలిజం అటువంటి అస్వాభావిక పాలనా పద్ధతులకు పాల్పడకుండా సంయమనం వహించగలిగితే అది తప్పకుండా ఒక అర్ధ శతాబ్ది కాలంలో భారత్‌ను%--% అశేష జనులు మరింత సుఖసంతోషాలతో జీవించగల నెలవుగా మార్చివేయగలదు’ అని ఫిలిప్ స్ప్రాట్ రాశారు.

## జిల్లాల పునర్విభజనపై ప్రజాభిప్రాయానికి పెద్దపీట

మొదటి పేజీ తరువాయి

ఈ విషయంపై నెల రోజుల పాటు అభ్యంతారాలను స్వీకరించింది. అయితే శనివారంతో గడువు ముగుస్తోంది. ప్రాథమిక నోటిఫికేషన్
అనంతరం వ్యక్తమైన అభ్యంతరాలపై మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. జిల్లాల పునర్విభజనలో భాగంగా రాజంపేటను కడపలో కలిపి, రాయచోటిని మదనపల్లిలో కలిపే ప్రతిపాదనలపై ప్రభుత్వం కీలక సమాలోచనలు చేసింది. ఇప్పటికే ప్రకటించిన మూడు జిల్లాలతో 29 వరకు జిల్లాల సంఖ్య పెరగాల్సి ఉంది. తాజా ప్రతిపాదనలతో 28 జిల్లాలకే పరిమితం చేసే దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

ఇప్పటికే ప్రత్యేక జిల్లాగా ప్రకటించిన రాయచోటిని మదనపల్లిలో కలిపే దిశగా సమావేశంలో చర్చ జరిగింది. ఇప్పటికే ప్రకటించిన 3జిల్లాలపై అభ్యంతరాలు, ప్రతిపాదనలపై సమీక్షించారు సీఎం. దొనకొండ, కురిచేడును మార్కాపురం జిల్లాలో.. పొదిలిని ఒంగోలు జిల్లాలో కలిపితే ఎలా ఉంటుందని చర్చించారు. స్థానిక ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు రైల్వే కోడూరును తిరుపతిలో కలిపే అంశంపై కసరత్తు చేశారు. రేపు(ఆదివారం) మరోసారి సమావేశమై ఎల్లుండి మంత్రివర్గం ముందుకు ప్రతిపాదనలు తీసుకురానుంది మంత్రివర్గ ఉపసంఘం. కేబినెట్ ఆమోదం తర్వాత ఈనెల 31వ తేదీన తుది నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. ఈ సమీక్షకు మంత్రులు అనగాని సత్యప్రసాద్, హోంమంత్రి వంగలపూడి అనిత, నారాయణ హాజరయ్యారు.

## డ్రగ్స్ కేసులో నిర్లక్ష్యం ఎందుకు?

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,డిసెంబరు27: రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ కేసులను తీవ్రంగా పరిగణించడంలేదని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం పండుగలు, నూతన సంవత్సర వేడుకల సమయంలోనే డ్రగ్స్ కేసుల నమోదుకు పరిమితమవుతున్నారని ఆక్షేపించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో జరిపిన 'డ్రగ్స్ కేసు' విచారణ నివేదికపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బండి సంజయ్ ప్రశ్నించారు. ఈమేరకు డ్రగ్స్ కేసులపై బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పండుగల అప్పుడే డ్రగ్స్ కేసులు నమోదు చేస్తారా? అని రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో నాటి డ్రగ్స్ కేసు విచారణ ఏమైంది..? అని నిలదీశారు. అనేకమంది సెలబ్రిటీల పేర్లు బయటకు వచ్చాయి కదా..? ఏం చేశారని ప్రశ్నించారు. తమతోపాటు కేసీఆర్ కుటుంబ సభ్యులు కూడా డ్రగ్స్ తీసుకున్నారని.. గతంలో నిందితులు వాంగ్మూలం ఇచ్చారు కదా అని గుర్తుచేశారు. శనివారం హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడారు బండి సంజయ్. నిందితుల వాంగ్మూలం ఆడియో, వీడియో రికార్డు చేశారని తెలిపారు. తమ కుటుంబ సభ్యుల భవిష్యత్ నాశనమవుతుందనే భయంతోనే.. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఈ కేసు నీరుగార్చారని ఆరోపించారు. అకున్ సబర్వాల్‌ను డ్రగ్స్ కేసు నుంచి ఎందుకు తప్పించారని ప్రశ్నించారు. అకున్ సబర్వాల్ సేకరించిన ఆధారాలు, వీడియో స్టేట్‌మెంట్స్‌ను నాటి సీఎస్ సోమేశ్‌కుమార్ స్వాధీనం చేసుకున్నారని ప్రస్తావించారు. గతంలో సేకరించిన ఆధారాలు ఏమయ్యాయని నిలదీశారు. ఈ విషయంలో సోమేశ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించాలని అన్నారు. డ్రగ్స్ కేసులో ఈగల్ టీమ్ లీగల్‌గా విధులు నిర్వహిస్తోందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈగల్ టీమ్‌లో కొంతమంది డ్రగ్ పెడ్లర్లతో రాజీపడుతున్నారని ఆరోపణలు చేశారు. అకున్ సబర్వాల్‌కి తిరిగి డ్రగ్స్ కేసు బాధ్యతలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. నాటి డ్రగ్స్ కేసులో అనేక మంది బడా వ్యక్తులు, సినీ ప్రముఖులు ఉన్నారు. పట్టుబడిన వాళ్లను అకున్ సబర్వాల్ టీం నాడు విచారణ చేస్తే.. ఆ వాంగ్మూలంతో కూడిన ఆడియో, వీడియో రికార్డులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. అదే సమయంలో ఆ కేసుపై అకున్ సబర్వాల్ టీం రూపొందించిన నివేదిక, రికార్డు చేసిన ఆడియో, వీడియో, స్టేట్ మెంట్లన్నింటినీ నాటి సీఎస్ సోమేశ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారు. ఆ తరువాత డ్రగ్స్ కేసును పూర్తిగా నీరుగార్చారు. అకున్ సబర్వాల్ సేకరించిన ఆధారాలు, ఆడియో, వీడియో రికార్డులు, స్టేట్ మెంట్లను సోమేశ్ కుమార్ తదుపరి విచారణ టీమ్‌కు అప్పగించలేదు.. వాటిని కోర్టుకు స్వాధీనం చేయలేదు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా డ్రగ్స్ నిర్మూలనపై చిత్తశుద్ధి ఉంటే సీఎం ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఈగల్ టీమ్ వెంటనే రంగంలోకి దిగి సోమేశ్ కుమార్‌ను విచారించాలని అన్నారు. ఈగల్ టీమ్‌లో సమర్థులైన అధికారులు ఉన్నప్పటికీ, ఒకరిద్దరు మాత్రం డ్రగ్స్ పెడ్లర్లతో రాజీపడుతున్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరుగుతున్న డ్రగ్స్ విక్రయాలపై ఉక్కుపాదం మోపాలంటే.. అకున్ సబర్వాల్ వంటి సమర్థులైన అధికారులకు తిరిగి 'డ్రగ్స్ కేసు' విచారణ బాధ్యతలను అప్పగించాలని డిమాండ్ చేశారు.

## జిల్లాలో 40కి కిలో టమాటా

మొదటి పేజీ తరువాయి

శుక్రవారం గరిష్ఠ ధర రూ.46 పలికింది. దిగుబడులు తగ్గిపోవడమే ధరల పెరుగుదలకు కారణమన్న అభిప్రాయాలు మార్కెట్ వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. జిల్లా నుంచి ఎగుమతి అయ్యే ప్రాంతాల్లోనూ టమోటా దిగుబడులు అంతంతమాత్రంగానే ఉండటంతో ప్రస్తుతం టమోటాకు ధర పలుకుతున్నట్లు తెలుస్తోంది. కక్కలపల్లి మార్కెట్‌కు రెండు, మూడు వేల బాక్సులకు మించి దిగుబడులు రావట్లేదు. గతంలో ఒక్కో మండీకి పదివేలకుపైగానే టమోటా బాక్సులు వచ్చేవి. శుక్రవారం మార్కెట్‌కు 1,350 టన్నుల కాయలు మాత్రమే వచ్చాయి. కిలో గరిష్ఠంగా రూ.46తో అమ్ముడుపోయాయి. కనిష్ఠంగా రూ.20 పలుకగా.. సరాసరి రూ.34తో అమ్ముడుపోయినట్లు రాప్తాడు మార్కెట్ యార్డు కార్యదర్శి తెలిపారు.

## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,డిసెంబర్27: సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఏడాది తరవాత ఛార్జిషీట్ దాఖటు చేసి, మొత్తం 23 మందిపై అభియోగాలు మోపారు. ఛార్జిషీట్‌లో ఏ-11గా సినీ నటుడు అల్లు అర్జున్ పేరు చేర్చారు. 2024 డిసెంబర్ 4న రాత్రి 9.30 గంటల సమయంలో పుష్ప-2 బెనిఫిట్ షో కోసం హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్దకు వచ్చిన చిత్ర కథానాయకుడు అల్లు అర్జున్‌ను చూసేందుకు అభిమానులు ఎగబడటంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ క్రమంలో వారిని నిలువరించేందుకు పోలీసులు లాఠీఛార్జి చేయడంతో రేవతి(35) అనే మహిళతోపాటు ఆమె కుమారుడు శ్రీతేజ(9) కింద పడిపోయి జనం కాళ్ల మధ్య నలిగిపోయారు. ఇద్దరూ తీవ్ర గాయాలతో స్పృహ తప్పారు. వెంటనే పోలీసులు వారిని పక్కకు తీసుకెళ్లి సీపీఆర్ చేశారు. హుటాహుటిన ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తల్లి మృతిచెందారు. కుమారుడి పరిస్థితి విషమంగా ఉండటంతో నిమ్స్‌కు తరలించారు. పుష్ప-2 సినిమా చూసేందుకు మొత్తం నలుగురు కుటుంబ సభ్యులు రాగా... తల్లి కుమారుడు తొక్కిసలాటలో చిక్కుకున్నారు. వారిలో తల్లి మృత్యువాతపడటం విషాదాన్ని నింపింది. తొక్కిసలాటలో మరికొందరు స్వల్పంగా గాయపడ్డారు. ఈ ఘటనపై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.

## కార్మికులపై కక్ష కట్టినట్లుగా సీఎం వ్యవహారం: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: డిపెండెంట్ ఉద్యోగుల అంశంలో రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. మొత్తం ఉద్యోగుల్లో సగం మంది డిపెండెంట్ ఉద్యోగులే ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెడికల్ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పిందన్నారు. కార్మికులపై కక్ష కట్టినట్లుగా సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. “సింగరేణి నిధులను ముఖ్యమంత్రి దుర్వినియోగం చేస్తున్నారు. మెస్సీ టూర్ కోసం సింగరేణి నిధులు ఎందుకు వాడారు? దీనిపై అధికారంలోకి వచ్చాక విచారణ చేయిస్తాం. తప్పు చేసిన వారిని జైల్లో పెడతాం. సింగరేణిని ప్రైవేటుపరం చేసే కుట్ర జరుగుతోంది. తక్షణమే మెడికల్ బోర్డు పెట్టి కార్మికుల పిల్లలకు ఉద్యోగాలకు ఇవ్వాలి. లేదంటే వారితో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇల్లు ముట్టడిస్తాం. జర్నలిస్టుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం. వారికి ధర్నా చేసే హక్కు లేదా.. ప్రశ్నించే హక్కు లేదా? కేసీఆర్ హయాంలో 26 వేల అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చాం. వారి సంక్షేమం కోసం రూ.100 కోట్ల నిధి ఇచ్చాం. డెస్కుల్లో పని చేసే జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వబోమని రేవంత్‌రెడ్డి అంటున్నారు. కార్డులను 26 వేల నుంచి 10 వేలకు తగ్గిస్తున్నారు” అని హరీశ్‌రావు అన్నారు.

## రాష్ట్రాభివృద్ధికి వైకాపా ఆటంకం

మొదటి పేజీ తరువాయి

అమరావతి,డిసెంబరు27 (ఆర్ఎన్ఎ): రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కలిగించేందుకు వైకాపా నేతలు ఎంతకైనా దిగజారుతున్నారని హోంమంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. జంతు బలులు చేసి.. ఉన్మాదుల్లా తయారవుతున్నారని మండిపడ్డారు. బహిరంగ ప్రదేశాల్లో జంతుబలి చేయడం నేరమని, వచ్చే ఎన్నికల్లో మేం గెలిస్తే మీ పరిస్థితి ఇదేనంటూ నినాదాలు ఇవ్వడం దారుణమని అన్నారు. మాజీ సీఎం జగన్ పుట్టిన
రోజు సందర్భంగా వైసీపీ నేతలు, కార్యకర్తల వికృత చేష్టలపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడైనా పుట్టినరోజు కేకులను వేటకొడవళ్లు, తల్వార్లతో కట్ చేస్తారా అని ప్రశ్నించారు. నడిరోడ్లపై అకారణంగా మూగజీవాల ఉసురు తీసి బలులు, రక్తాభిషేకాలు చేశారని మండిపడ్డారు. వైసీపీ సైకో మూక వికృత చేష్టలు చూస్తుంటే మానవత్వం ఉందా లేదా అనిపిస్తోందన్నారు. అధికారం కోల్పోయిన తరువాత కూడా రాజకీయ ముసుగులో రౌడీయిజం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వైకాపా శ్రేణులు ఏం చేసినా.. ఆ పార్టీ నాయకుడు నోరు తెరిచి తప్పని చెప్పడం లేదన్నారు. రాజకీయాలను అడ్డం పెట్టుకొని రౌడీయిజం చేస్తున్నారు. జగన్ ఫ్లెక్సీలకు రక్తాభిషేకం చేయడం ఉన్మాదం కాదా? రాష్ట్రాభివృద్ధికి ఆటంకాలు కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారు. చిన్న పిల్లల్ని కూడా సైకోలు, ఉన్మాదుల్లా తయారు చేస్తున్నారని మండిపడ్డారు. టీనేజ్ పిల్లల జీవితాలతో ఆటలు ఆడుకుంటున్నారు. రాజకీయ నేతల ఉద్దేశాలు కూడా పిల్లల తల్లిదండ్రులు ఆలోచించాలని అనిత సూచించారు. ఆస్తి గురించి సొంత తల్లి, చెల్లెలిపై కేసులు పెట్టిన వారు మీ పిల్లల్ని రక్షిస్తారా? పిల్లలు రోడ్డుపైకి వచ్చి.. నరుకుతాం.. చంపుతాం అంటున్నారు. తమ పార్టీ నేతలు చేసింది తప్పని జగన్ చెప్పలేరా అని నిలదీసారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు అనేక దారుణాలు జరిగాయి. అధికారం కోల్పోయినా మరో రకం దారుణాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి వాటిని ఖండించలేదంటే జగన్ అసలు మనిషేనా అని అనిత మండిపడ్డారు.

రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడానికి వైసీపీ ముఠా ఎంతకైనా దిగజారుతోందని వ్యాఖ్యలు చేశారు. మూగ జీవాలను బలి తీసుకుని సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్న వైసీపీ పార్టీ ఉన్మాదాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. కళ్యాణదుర్గం, ఉరవకొండ, శింగనమల, రాప్తాడు, కదిరి, పుట్టపర్తి, ధర్మవరం, కుప్పం, గోపాలపురం... ఇలా పలుచోట్ల మేక తలలు నరికి బహిరంగంగా నెత్తురు చల్లిన సంఘటనలు ఉన్నాయన్నారు. మీరు చేస్తున్నది తప్పు అని చెప్పిన గర్భిణీ స్త్రీ మీద వైసీపీ మూక ఉన్మాదుల మాదిరి దాడులు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గర్భిణి మీద వైసీపీ సైకో దాడి జరిగితే ఈ రోజు వరకు జగన్మోహన్ రెడ్డి తప్పు అని ఖండించలేదన్నారు. గర్భిణీపై దాడి చేసిన కేసులో నీచుడిని అరెస్ట్ చేస్తే జనసేన కార్యకర్త అని మరో విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అతను జనసేన కార్యకర్త అయితే జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలలో ఎందుకు పాల్గొంటారని ప్రశ్నించారు.జగన్మోహన్ రెడ్డి రాజకీయ పబ్బం కోసం 20 ఏళ్ళ లోపు యువతని బలితీసుకుంటున్నారని విమర్శలు గుప్పించారు. అధికారంలో ఉన్నప్పుడు డ్రగ్స్‌కు బానిసలుగా మార్చి రాష్ట్ర యువత భవితను నాశనం చేశారని.. ఇప్పుడు రప్పా రప్పా అంటూ వైసీపీ ముఠా యువతను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. రప్పా రప్పా అంటే జైలుకు పంపడం ఖాయమని స్పష్టం చేశారు. కత్తి తీస్తే కటకటాలపాలవడం ఖాయమని వైసీపీ మూక గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. ఇది రాక్షసుడు నడిపే ఆటవిక వైసీపీ పాలన కాదని.. శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చే చంద్రన్న నాయకత్వంలో నడిచే కూటమి ప్రభుత్వ పాలన అని అన్నారు. ఈ ప్రభుత్వం రాష్ట్రంలో ఎటువంటి హింసను సహించదని, ఉపేక్షించదని హోంమంత్రి అనిత తేల్చిచెప్పారు.

## ఈ ఏడాది హైదరాబాద్ నగరంలో నేరాలు 15 శాతం తగ్గాయి:

మొదటి పేజీ తరువాయి

సైబర్ నేరాలు 8 శాతం, మహిళలపై నేరాలు 6 శాతం తగ్గాయి. పోక్సో కేసులు కూడా బాగా తగ్గాయి. గతేడాది అత్యాచార కేసులు 484 నమోదైతే ఈ ఏడాది 405 నమోదయ్యాయి. కిడ్నాప్ కేసులు గతేడాది 324 నమోదైతే ఈ ఏడాది 166 ఫైల్ అయ్యాయి. ప్రాపర్టీ వివాద కేసులు 64 శాతం మేర తగ్గాయి. నేరాల్లో శిక్షలు పడిన కేసుల సంఖ్య కూడా బాగా పెరిగింది. రోడ్డు ప్రమాదాల సంఖ్య 3,058 నుంచి 2,678కి తగ్గింది.

సైబర్ నేరాల విషయంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలి. ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం సమర్థంగా పనిచేస్తోంది. నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించాం. డ్రగ్స్ ఫ్రీ సొసైటీ కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోంది. మాదకద్రవ్యాల నియంత్రణకు మరిన్ని టీమ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే ఏడాది జోనల్ వారీగా నార్కోటిక్ టీమ్‌లు ఏర్పాటు చేస్తాం. న్యూ ఇయర్ వేడుకల్లో జాగ్రత్తలు పాటించాలి. బహిరంగ వేడుకలు నిర్వహించాలని సూచిస్తున్నాం. మద్యం తాగిన వారు బయటకు రావొద్దని హెచ్చరిస్తున్నాం. కుటుంబ సభ్యులతో ఇళ్లలోనే వేడుకలు చేసుకుంటే మంచిది. రాష్ అండ్ డేంజరస్ డ్రైవింగ్ కట్టడికి మరిన్ని చర్యలు చేపడతాం” అని సజ్జనార్ తెలిపారు.ర

## రాయచోటి మార్పుపై ఎవరూ ఆందోళన చెందవద్దు

మొదటి పేజీ తరువాయి

అన్నమయ్య జిల్లాలోని రాజంపేటను కడప జిల్లాలో కలిపి, రాయచోటిని మదనపల్లి జిల్లాలో కలిపే ప్రతిపాదనలపై ప్రభుత్వం కీలక ఆలోచనలు చేస్తోంది. ఇప్పటికే ప్రకటించిన 3 జిల్లాలతో 29కి పెరాగాల్సి ఉన్న జిల్లాల సంఖ్య తాజా ప్రతిపాదనలతో 28కే పరిమితం చేసే దిశగా కసరత్తు జరుగుతోంది. ఈ నెల 29న జరిగే మంత్రివర్గ సమావేశంలో ఈ మార్పులపై తుదినిర్ణయం తీసుకుని 31న తుది గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు సమాచారం.

## వైకుంఠద్వార దర్శనాలకు విస్తృత ఏర్పాట్లు: తితిదే అదనపు ఈవో

మొదటి పేజీ తరువాయి

క్యూలైన్లలో భక్తులు కూర్చునేవిధంగా ఏర్పాట్లు చేయడంతో పాటు తాగునీటి సౌకర్యం, క్యూలైన్లకు అనుసంధానంగా అదనపు శౌచాలయాలు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. చలికాలం కావడంతో క్యూలైన్లలోని పంపిణీ కేంద్రాల్లో అన్న ప్రసాదాలు వేడిగా ఉండే విధంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. భక్తులకు తాగునీరు అందించేందుకు అదనంగా మొబైల్ వాటర్ డ్రమ్స్, మొబైల్ ఫుడ్ వ్యాన్లు అందుబాటులోకి తీసుకొచ్చామని పేర్కొన్నారు.

జనవరి 7 వరకు భూదేవీ కాంప్లెక్స్‌లో ఎస్ఎస్‌డీ టోకెన్ల జారీ రద్దు

వైకుంఠ ద్వార దర్శనాల నేపథ్యంలో వచ్చే భక్తుల రద్దీ దృష్ట్యా డిసెంబర్ 28 నుంచి జనవరి 7వ తేదీ వరకు తిరుపతిలోని అలిపిరి భూదేవీ కాంప్లెక్స్‌లో భక్తులకు ఇచ్చే ఎస్ఎస్‌డీ టోకెన్ల జారీని రద్దు చేసినట్లు తితిదే తెలిపింది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని శ్రీవారి భక్తులు సహకరించాలని తితిదే విజ్ఞప్తి చేసింది.

# చిన్నతనంలోనే దేశభక్తి భావం రుజువు చేసిన సోదరులు: ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**
భారతదేశం సనాతన సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమని వేయి సంవత్సరాలు పాటు భారతదేశ పై దాడులు జరిగినప్పటికీ చెక్కు చెదరకుండా ఉందంటే అందుకు కారణం భారతదేశ సంస్కృతి సాంప్రదాయాల గొప్పతనమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామక ృషా?రెడ్డి అన్నారు. శనివారం అనపర్తి పాత ఊర్లో గల జెడ్పి హైస్కూల్లో "వీర్ బాల దివస్" సందర్భంగా సిక్కు గురువు గోవింద్ సింగ్ కుమారులైన పతేసింగ్, జోరవర్ సింగ్ చిత్రపటాలకు ఎమ్మెల్యే నల్లమిల్లి రామక ృషా?రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ పతే సింగ్, జోరవర్ సింగ్ దేశం కోసం ప్రేమ త్యాగం చేశారే తప్ప దేశాన్ని కించపరచడం,మతం మార్చుకోవడానికి అంగీకరించలేదని తెలిపారు. భారతీయుల్లో చిన్నతనంలోనే దేశభక్తి భావం ఉంటుందని ఇద్దరు రుజువు చేశారని అన్నారు. భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పేందుకు నరేంద్ర మోడీ చేస్తున్న క ృషి,ఏపీ ఔన్నత్యాన్ని చాటి చెప్పడం కోసం చంద్రబాబు,పవన్ కళ్యాణ్, లోకేష్ చేస్తున్న క ృషికి మనమంతా సహకారం అందించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే నల్లమిల్లి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జుత్తుగ సూర్యకుమారి, రావాడ నాగు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, ఉత్పత్తి, ఆదాయం పెంచడమే లక్ష్యం: ఎమ్మెల్యే రామకృషా?రెడ్డి



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి/పెదపూడి):**
దేశంలో మత్స్య పరిశ్రమను అభివ ృద్ధి చేయడం,చేపల ఉత్పత్తి, ఆదాయం పెంచడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పి ఎం ఎం ఎస్ వై ప్రారంభించబడిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామక ృషా?రెడ్డి అన్నారు. శనివారం అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండల ఎంపీడీవో కార్యాలయంలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద రాయితీ పై మత్స్య సహకార సంఘం సభ్యులు కడియాల రామక ృష? కి మంజూరైన రూ.3 లక్షల విలువ చేసే మూడు చక్రాల ఆటో, ఐస్ బాక్స్ ఎమ్మెల్యే నల్లమిల్లి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ డి ఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర నగర్ 33 బ్లాక్ సంక్షేమ సంఘం నూతన కమిటీ నియామకం...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ 33 బ్లాక్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా శ్రీరాముల వెంకట్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఆర్. చంద్ర మోహన్ సాగర్, కోశాధికారిగా ఇ. అరవింద్ నియమితులయ్యారు.గౌరవ సలహాదారులుగా సంజీవ్ రెడ్డి, హరినాథ్, వెంకటస్వామి సాగర్, భీమ్ రావు చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం శనివారం జరిగింది. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ బస్తీ యొక్క సమస్యలన్నీ ప్రజా ప్రతినిధి, అధికారుల ద ృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించే దిశగా పనిచేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ యాదవ్, సోములు, రామ్ చందర్, సోమయ్య, రాజేందర్, రవి చందర్, మురళి, యాదగిరి, రమేష్ చారి, అశోక్, శంకర్ సాగర్, శ్రీకాంత్, నరేష్, బాల సిద్దులు, సాయిరాం, నర్సింహా, చంద్ర సాగర్, సోమేశ్, భవాని శంకర్, శ్రీకాంత్, శ్యామ్ రాజ్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యునిగా భూరం శంకర్ నామినేషన్



**తెలుగు వెలుగు, హైదరాబాద్,డిసెంబర్ 27:**
తెలంగాణ రాష్ట్ర హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యునిగా అడ్వొకేట్ భూరం శంకర్ శనివారం బార్ కౌన్సిల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. బార్ కౌన్సిల్ కార్యదర్శి వి. నాగ లక్ష్మి కి తన నామినేషన్ పత్రాలను ఆయన అందజేశారు. బార్ కౌన్సిల్ ఎన్నికలు జనవరి 30వ తేదీన జరుగనున్నాయి. ఈ నెల 27వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. భూరం శంకర్ గత ఎన్నికలలో బార్ కౌన్సిల్ సభ్యునిగా పోటీ చేసి విజయం సాధించారు. హైదరాబాద్ సిటి సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శిగా, అడ్వకేట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీ వ్యవస్థాపక కార్యదర్శిగా, అధ్యక్షులుగా న్యాయవాదుల సంక్షేమానికి క ృషి చేశారు.

## జర్నలిస్టుల హక్కులను కాలరాస్తున్న జీవో 252 ను సవరించాలి..

# జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్..

**– హక్కుల సాధన కోసం కదం తొక్కిన మేడ్చల్ జర్నలిస్టులు..!**
**– జీవో 252 ను వ్యతిరేకిస్తూ**
**– మేడ్చల్ కలెక్టరేట్ ముందు**
**– టీయూడబ్ల్యూజే (హెచ్ 143)ధర్నా...**







**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27 ..**
ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టుల హక్కులకు భంగం కలిగించే జీఓ నెం.252ను తక్షణమే సవరించాలని టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ బృందం బొమ్మ అమరేందర్ ఉద్దండ వెంకట్, కోల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. తెలంగాణ జర్నలిస్టు ఫోరం, టీయూడబ్ల్యూజే (TUWJ-H-143) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు మేడ్చల్ జిల్లా జర్నలిస్టులతో కలిసి ఆందోళన ధర్నా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లాలోని, కుత్బుల్లాపూర్ కూకట్పల్లి,మల్కాజ్గిరి మేడ్చల్ ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,అక్రిడేషన్ కార్డులకోత విధించే జీవోలను, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జర్నలిస్టుల హక్కులు, ఆత్మగౌరవాన్ని దెబ్బ తీస్తూ 252 జీవో తీసుకురావడం శోచనీయమన్నారు. లోప భూయిష్టమైన ఈ జీవో వల్ల మేడ్చల్ జిల్లా పరిధిలోని నియోజకవర్గ కేంద్రాల్లో, లక్ష జనాభా దాటిన పట్టణాల్లో అక్రిడేషన్ కార్డులకు కోత పడుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నా, ఇప్పటికీ సంక్షేమ పథకాలు అమలు జరగడం లేదన్నారు. కొత్త జీవో వల్ల మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో అనేకమంది జర్నలిస్టులు అక్రిడిటేషన్లు కోల్పోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. డెస్క్ జర్నలిస్టులకు అక్రిడియేషన్ కార్డులు నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు. గతంలో అమలులో ఉన్న విధానాన్ని కొనసాగించాలని, జీవో 252 జర్నలిస్టుల జీవితాలకు గొడ్డలి పెట్టులాంటిదనీ , దీని వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. పాత జీవో 239 యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు అందించాల్సిన ఆర్టీసీ బస్ పాస్ కు సంబంధించిన స్పష్టమైన గైడ్ లైన్స్ ను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఈ సందర్భంగా బొమ్మ అమరేందర్, ఉద్దండ వెంకట్, కోల వెంకటేశ్వర్లు కోరారు.
ధర్నా అనంతరం జర్నలిస్టు సమస్యలపై మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించారు

**– అక్రిడేషన్ కార్డులతో పాటు జర్నలిస్టుల సమస్యలపై, రాష్ట్ర ప్రభుత్వానికి, మా సమస్యలను పరిష్కరించమని, మీ ద్వారా ప్రభుత్వానికి తెలుపవలసిందిగా వారు కోరారు. మేడ్చల్ జిల్లా జర్నలిస్టులను ద ృష్టిలో పెట్టుకుని అక్రిడేషన్ల కార్డులను కోత విధించవద్దని కోరగా అదన కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టుల నివాస స్థలాల విషయంలోనూ సాధ్యాసాధ్యాలను కలెక్టర్ కలెక్టర్ తో చర్చించి త్వరలోనే నిర?యం తీసుకుంటామని అదనపు కలెక్టర్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు శివాజీ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు మాదగారి సుగ్రీవుడు ముదిరాజ్, (ప్రజాజ్వాల ) మేడ్చల్ జిల్లా స్టాపర్స్, మేడ్చల్ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు, రవిచంద్ర (దిశ,) , రామారావు (నమస్తే తెలంగాణ) , హనుమంత రెడ్డి (విజయ క్రాంతి), రచ్చ శ్రీనివాస్ (ఆంధ్రప్రభ),, భరత్ కళ్యాణ్ (జనం సాక్షి), కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కార్యదర్శులు సుధీర్ మంకాల, క ృషా?రెడ్డి, కూకట్పల్లి అధ్యక్ష కార్యదర్శులు యాకయ్య, కార్యదర్శి దొమ్మటి,కిరణ్ నమస్తే తెలంగాణ కుత్బుల్లాపూర్ కొలిపాక వెంకట్, బాన్సువాడ వెంకట్,ఎర్రోళ్ల బాబు,ఎర్రోళ్ల క ృష?, ఎర్రం పెంటయ్య, నిరుడు శివకుమార్, పిట్ల శివకుమార్, బక్కని పాండురంగం బిక్షపతి, యాకూబ్, శ్రీనివాస్, ప్రసాద్,యూనియన్ నేతలు తదితరులు పాల్గొన్నారు**

## శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో శత రుద్రాభిషేకము,

# వాస్తు పూజ, వాస్తు హెూమాలు...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి వివేకానంద నగర్ కాలనీలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో 34వ వార్షికోత్సవ మండల పూజల సందర్భంగా రెండవ రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు, యామిని దంపతులచే మహాన్యాస పారాయణము, శ్రీ అయ్యప్ప స్వామివారికి శత రుద్రాభిషేకము, వాస్తు పూజ, వాస్తు హెూమాలు, వాస్తు బలి వంటి విశేష పూజా కార్యక్రమాలు వేద మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయాయి. అనంతరం ఆలయ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన శ్రీ అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తికి ఏనుగు అంబారిపై కూకట్పల్లి గ్రామ పురవీధులలో ఘనంగా ఊరేగింపు మహెూత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే 31వ తేదీన జరగనున్న పడిపూజలో ప్రజలందరూ కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రజల కష్టాలు పరిష్కరిస్తే వచ్చే తృప్తి వర్ణించలేనిది:

## – కలెక్టర్ ప్రతీక్ జైన్



**తెలుగు వెలుగు :వికారాబాద్, డిసెంబర్ 27:**
ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపి పనిచేయడం వల్ల ఎంతో సంత ృప్తిని కలిగిస్తుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ రాష్ట్ర ఎన్నికల కార్యదర్శిగా బదిలీపై వెళ్తున్న సందర్భంగా రెవెన్యూ, వివిధ శాఖల ఆధ్వర్యం లో ఘనంగా వీడ్కోల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఉద్యోగ బాధ్యతలలో భాగంగా ప్రజలకు అంకిత భావంతో సేవలందించాలని. బదిలీపై వెళ్తున్న లింగ్యా నాయక్ రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపారని కలెక్టర్ తెలిపారు. అధికారుల ద ృష్టిలో మానవత్వం ఉన్న వ్యక్తిగా, మ ృదు స్వభావిగా, సౌమ్యులుగా గుర్తింపు తెచ్చు కోవడం అంటే లింగ్యా నాయక్ కలుపుగోరుతనానికి నిదర్శనమని కలెక్టర్ కొనియాడారు. ప్రతి సమస్యను క్షుణ?ంగా అధ్యాయనం చేసి పరిష్కరించడంలో తన క ృషి ఎంతగానో ఉందని అన్నారు. బదిలీపై వెళ్తున్న అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లాలో పనిచేయడం వల్ల మంచి అనుభూతిని పొందానన్నారు. ఈ ప్రాంత వాతావరణం అనారోగ్యానికి గురికాకుండా సహకరిస్తుందని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని నాయకులు, ప్రజలు తమ సహాయ సహకారాలు అందించడం వల్ల ఉద్యోగ ధర్మాన్ని కూడా ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహించ గలిగానని ఆయన అన్నారు. అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా అందరిని భాగస్వాములు చేస్తూ ముందుకు వెళితే సమస్యల పరిష్కారం సులువుగా అవుతుందని ఆయన అన్నారు. వీడ్కోలు సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్, డిఆర్ఓ మంగీలాల్, జిల్లా అటవీ అధికారి జ్ఞానేశ్వర్, డిబిసిడిఓ కమలాకర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పటి ప్రభుత్వం రంగాపై తప్పుడు కేసులు పెట్టి వేధింపులు

# – మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**
రంగంపేట మండలం సుభద్రంపేట లో స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా విగ్రహావిష్కరణ కు కమిటీ సభ్యులు పార్టీలకతీతంగా ప్రముఖులను ఆహ్వానించడం జరిగిందని అయితే ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తన అనుచరులతో ఒక వర్గంగా ఏర్పడి దూరంగా కూర్చోవడం విచారకరమని అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. శనివారం అనపర్తి వైసిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ చిన్న ఘటన పెద్దదిగా చేసి ఎమ్మెల్యే వేదిక పైకి రాకుండా తనకు అవమానం జరిగిందంటూ హడావిడి చేయడం సరికాదని పేర్కొన్నారు. మహనీయుల విగ్రహ ఆవిష్కరణ వంటి కార్యక్రమాల్లో సమన్వయంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. వంగవీటి మోహన్ రంగాకు అపారమైన ఆదరణ కాపుల్లో ఉండేదని రంగాను అరెస్టు చేసినప్పుడు సుమారు 20 లక్షల మంది కాపు సోదరులు రంగాకు మద్దతుగా నిలిచారని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి గుర్తు చేశారు. పేదల ఇళ్ల స్థలాల కోసం నిరాహార దీక్ష చేస్తున్న సమయంలో తెల్లవారుజామున రంగాను దుండగలు అత్యంత ఘోరంగా హత్య చేశారనే విషయం అందరికీ తెలిసిందేనని పేర్కొన్నారు.అప్పటి ప్రభుత్వం వంగవీటి మోహన్ రంగా పై అనేక తప్పుడు కేసులు పెట్టి వేధించాయని నర్మ గర్భంగా మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.రంగా విగ్రహ ఆవిష్కరణలో జరిగిన ఇంకా పలు విషయాలను మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ప్రస్తావించారు.

# జ్ఞానమే అన్నింటికన్నా గొప్పది

▪ శ్రీ వశిష్ట గౌతమి మహాపిరమిడ్ ధ్యాన శక్తి క్షేత్రంలో మార్చి 13 నుంచి ఉగాది ఉత్సవాలు





**తెలుగు వెలుగు,హైదరాబాద్, డిసెంబర్ 27:** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం కైలాసపురి లోని పత్రీజీ శక్తి స్తల్ లో పత్రీజీ ధ్యాన మహాయాగం వేడుకలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా పలువురు వక్తలు పాల్గొని ప్రసంగించారు. తూర్పు గోదావరి జిల్లా పేరవరంలో గల శ్రీ వశిష్ట గౌతమి మహాపిరమిడ్ ధ్యాన శక్తి క్షేత్రం ఏవీని ప్రదర్శించారు. అనంతరం మాట్లాడిన ట్రస్ట్ సభ్యులు గత నవంబర్ 11న బ్రహ్మర్షి పత్రీజీ జన్మదినం రోజు శ్రీ వశిష్ట గౌతమి మహాపిరమిడ్ ధ్యాన శక్తి క్షేత్రం మొదటి వార్షికోత్సవం జరుపుకున్నామని తెలిపారు. వచ్చే ఏడాది మార్చి 13 నుంచి 19 వరకు నిర్వహించే ఉగాది ఉత్సవాలకు ప్రతి ఒక్కరూ రావాలని ఆహ్వానించారు. కర్నాటక రాష్ట్రం, చిత్రదుర్గ జిల్లా,ఆదివల్ గ్రామంలో గల మహామైత్రేయ పత్రీజీ పిరమిడ్ గురించి ట్రస్ట్ సభ్యులు వివరించారు. మహామైత్రేయ పత్రీజీ పిరమిడ్ కర్నాటక రాష్ట్రంలో రెండవ అతిపెద్ద మెగా పిరమిడ్ అని తెలిపారు. లైట్ వర్కర్స్ టీం గురించి నిర్వాహకులు రంజిత్ కుమార్ వివరించారు. బ్రహ్మర్షి పత్రీజీ ఆశయ సాధనలో భాగంగా అందరికీ ధ్యానాన్ని అందించాలన్న ఉద్దేశంతో లైట్ వర్కర్స్ టీవీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విజయవాడ సమీపాన గల మానససరోవరం సిద్ధార్థ పిరమిడ్ గురించి మానససరోవర ధ్యాన ఆశ్రమ వ్యవస్థాపకులు కళ్లం రామిరెడ్డి తెలిపారు. వచ్చే ఏడాది జనవరి 11 వ తేదిన మానససరోవరం 13వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆహ్వానించారు. ఖమ్మం జిల్లా పిండిప్రోలు గ్రామంలో గల కాస్మిక్ వ్యాలీ గురించి కాస్మిక్ వ్యాలీ ట్రస్ట్ వైస్ చైర్మన్ రఘురాంప్రసాద్, కాస్మిక్ వ్యాలీ ఇంటర్నేషనల్ అసోసియేట్ మెంబర్ శ్రీకాంతి లు వివరించారు.

జ్ఞానమే అన్నింటికన్నా గొప్పది అని బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు అన్నారు.

ధ్యానం వల్లనే జ్ఞానం వస్తుందని, ధ్యానం వల్లనే కర్మరహితం అవుతుందని, కర్మ రహితం వల్లనే మోక్షం లభిస్తుందని బ్రహ్మర్షి పత్రీజీ చెప్పేవారని బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు తెలిపారు. జ్ఞానంతోనే కర్మలు దగ్ధం అవుతాయని, జ్ఞానం పొందినప్పుడే అజ్ఞానం తొలిగిపోతోందన్నారు. ఆత్మకు మించింది లేదని, అన్నింటికంటే ఆత్మే గొప్పదని, ఆత్మేసత్యమని చెప్పారు. ప్రతి ధ్యాని మాస్టర్ గా ఎదగాలని బ్రహ్మర్షి పత్రీజీ ఆకాంక్షించేవారని, ఎంత ఎక్కువ జ్ఞానం ఉంటే అంత గొప్ప మాస్టర్ గా ఎదుగుతారని తెలిపారు. భీమవరంలో ప్రతి నెల 1,2,3 తేదిల్లో జరిగే ఆత్మజ్ఞాన శిక్షణ శిబిరంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆహ్వానించారు. జ్ఞానం పెంచుకునేందుకు ప్రతి ఒక్కరూ సరైన ధ్యానం చేయాలని, ఆత్మజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలను చదవాలని, ఆత్మజ్ఞానం బోధించే వారి సందేశాలు వినాలని, ధ్యానం మార్గంలో సేవ చేయాలని సూచించారు. అనంతరం ది పిరమిడ్ స్పిరుచ్యువల్ ట్రస్ట్ హైదరాబాద్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, ధ్యాన సప్తాహం ప్రాజెక్టు చైర్మన్ సంగీతబాబు, బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావును ఘనంగా సన్మానించారు.

## సర్పంచ్ ఫోరంల అధ్యక్షునిగా మన్నే వారి జలాల్పూర్ సర్పంచ్ రంగి కృష?

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 27**





భారత రాజ్యాంగం సర్పంచులకు కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకునే విధంగా సర్పంచుల ఫోరం పనిచేస్తుందని వెల్దుర్తి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రంగి క ృష? తెలియజేశారు మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో సర్పంచ్ల ఫోరం ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ముందుగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం మీడియా సమావేశంనిర్వహించారు గ్రామాల అభివ ృద్ధి కోసం సర్పంచుల పని చేస్తామని, ప్రభుత్వం నుండి వచ్చే నిధులు గ్రామ అభివ ృద్ధికివినియోగించుకునే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పార్టీలకతీతంగా తనను సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా అనుకున్నందుకు సర్పంచ్లకు క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రంగి క ృష? ,సర్పంచ్ల ఫోరం వైస్ ప్రెసిడెంట్ గా నెల్లూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ రంగారెడ్డి ,మాజీ మెదక్ మార్కెట్ చైర్మన్ కోదండ క ృష? గౌడ్, వెల్దుర్తి ఉప సర్పంచ్లు శ్రావణ్ కుమార్, బస్వాపూర్ ఉప సర్పంచ్ మల్లేష్ గౌడ్ వెల్దుర్తి గ్రామపంచాయతీ మూడో, వార్డ్ నెంబర్ సాకారం శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సీఎం హొదాను దిగజార్చుతున్న రేవంత్ రెడ్డి

- హామీలు గాలికి... ప్రజా ధనం రేవంత్ ఇంటికి
- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కోసం ఉద్యమిస్తామని వెల్లడి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం




**తెలుగు వెలుగు: వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్, 27బీ**
ముఖ్య మంత్రి హొదా హుందాతనాన్ని రేవంత్ రెడ్డి దిగజారుస్తున్నాడని మాజీ మంత్రి సవిత ఇంద్రారెడ్డి ఆరోపించారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని ఎండగడుతూ, జిల్లా అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఆమె మండిపడ్డారు. ఉమ్మడి రంగారెడ్డి , మహబూబ్ నగర్, నల్గొండ ముఖ్య నేతలతో కలిసి సబితా ఇంద్రారెడ్డి మీడియా ముందు ప్రధానంగా పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తప్పుబట్టారు. ప్రాజెక్టు పూర్తి చేసేదాకా పోరాటం చేస్తామన్నారు. గత ప్రభుత్వం 90 శాతం పనులు పూర్తి చేసిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులను, మిగిలిన 10 శాతం పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆమె ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ తరపున గ్రామ - గ్రామన ప్రజలను చైతన్యం చేస్తూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని, ఈ ప్రాంత రైతులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షాల నేతల పట్ల వాడుతున్న భాష అభ్యంతరకరంగా ఉందని, సీఎం తన స్థాయికి తగినట్లుగా మాట్లాడాలని హితవు పలికారు. రేవంత్ రెడ్డి తన మాట తీరుపై "ఆత్మ విమర్శ" చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మచ్చిరెడ్డి కిషన్ రెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్, మాజీ శాసనసభ్యులు మహేష్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నేత క్యామా మల్లేష్ , పార్టీ ముఖ్య నేతలు శుభప్రద్ పటేల్, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోటోజు అశోక్ చారి చేరిక

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 27**




బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోటోజు అశోక్ చారి,50 మందితో కలిసి కరీంనగర్ కార్పొరేషన్ అర్బన్ డీసీసీ అధ్యక్షులు అంజన్ కుమార్ ఆధ్వర్యంలో పిసిసి ఉపాధ్యక్షులు నమిండ్ల శ్రీనివాస్ , పిసిసి నాయకులు గౌస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొన్నాల రాజేష్, శ్రీకర్, అరుణ్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించుకున్న నల్లగొండ గద్దర్



– శివరాత్రికి రాజన్నపై కొత్త భక్తి గీతం విడుదల

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామిని ప్రముఖ గాయకుడు కాసాల నర్సిరెడ్డి అలియాస్ నల్లగొండ గద్దర్ శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు ఆశీర్వచనం అందించగా, ఆలయ ఈవో రమాదేవి స్వామివారి ప్రసాదాన్ని గద్దర్‌కు అందజేశారు. ఈ సందర్రేగా గద్దర్ మాట్లాడుతూ రాబోయే మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజన్నపై కొత్త భక్తి గీతాన్ని విడుదల చేస్తానని ప్రకటించారు. రాజన్న పై గతంలో పాడిన పాటలను గుర్తు చేసుకున్నారు.

# దేశంలోనే అతి పెద్ద మున్సిపల్ కార్పొరేషన్ గ్రేటర్ హైదరాబాద్

హైదరాబాద్ మహానగర పాలనలో అత్యంత కీలకమైన మార్పులకు శ్రీకారం చుడుతూ, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వార్డుల పునర్విభజన ప్రక్రియను తెలంగాణ ప్రభుత్వం పూర్తి చేసింది. వార్డుల సంఖ్యను రెట్టింపు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం తాజాగా తుది నోటిఫికేషన్ విడుదల చేసింది. ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న 27 మున్సిపాలిటీలు ,కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేసిన తర్వాత, పరిపాలనా సౌలభ్యం కోసం ప్రస్తుతం ఉన్న 150 వార్డులను 300కు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. సుమారు 2,000 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించిన ఈ మహానగరం ఇప్పుడు దేశంలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్‌గా అవతరించింది.

ఈ పునర్విభజనలో భాగంగా నగరంలోని జోన్లు , సర్కిళ్ల సంఖ్యను కూడా ప్రభుత్వం భారీగా పెంచింది. ఇప్పటి వరకు ఉన్న 6 జోన్లను 12కు, అలాగే 30 సర్కిళ్లను 60కి పెంచుతూ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. కొత్తగా ఉప్పల్, కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, శంషాబాద్, గోల్కొండ, రాజేంద్రనగర్ జోన్లు ఏర్పాటు చేశారు. ప్రతి 45 వేల మంది జనాభాకు ఒక వార్డు ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయడంతో పాటు, ప్రతి జోన్‌లో ఐదు సర్కిళ్లు ఉండేలా యంత్రాంగాన్ని పునర్వ్యవస్థీకరించారు.

ప్రాథమిక నోటిఫికేషన్ విడుదలైన తర్వాత ప్రజలు, రాజకీయ పార్టీల నుండి సుమారు 6,000కు పైగా అభ్యంతరాలు, సూచనలు వచ్చాయి. వాటన్నింటినీ పరిశీలించిన అధికారులు 40 వార్డులకు పాత పేర్లనే కొనసాగించాలని నిర్ణయించారు.

ప్రస్తుత జీహెచ్ఎంసీ పాలకమండలి పదవీకాలం 2026 ఫిబ్రవరి 10తో ముగియనుంది. ఈ లోపే వార్డుల పునర్విభజన , ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియను పూర్తి చేసి, కొత్త వార్డుల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, ఈ భారీ కార్పొరేషన్‌ను ఒకటిగా ఉంచాలా లేదా మూడు ప్రత్యేక కార్పొరేషన్లుగా విభజించాలా అనే అంశంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఈ పునర్విభజనతో హైదరాబాద్ మున్సిపల్ రాజకీయాల్లో సరికొత్త సమీకరణాలు మొదలయ్యే అవకాశం ఉంది.



## ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన బొడ్డు

– సత్కరించి,శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నల్లమిల్లి,మనోజ్ రెడ్డి

**తెలుగు –వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి/రామవరం):**
ఇటీవల తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షునిగా నియమితులైన రాజానగరం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్,రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా టిడిపి అధ్యక్షునిగా నియమితులై తొలి సారి అనపర్తి మండలం రామవరం విచ్చేసి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మనోజ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవగా ఆయనను సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జుత్తుగ సూర్యకుమారి,రావాడ నాగు, ఏఎంసి మాజీ చైర్మన్ సరసపల్లి నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి కర్రి శేషారత్నం,ఇంకా కూటమి నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## ఏఎంసి సమావేశంలో అభివృద్ధి పై చర్చ

– కమిటీ సూచించిన అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ద ృష్టి: ఎమ్మెల్యే నల్లమిల్లి





**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**
రైతులకు మేలు చేసే విధంగా అవినీతి రహితంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యకలాపాలు సాగించాలని, అదేవిధంగా కమిటీ సూచించిన అభివ ృద్ధి కార్యక్రమాల అమలుపై ప్రత్యేక ద ృష్టి పెట్టడం జరుగుతుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామక ృషా?రెడ్డి అన్నారు. శనివారం అనపర్తి ఏఎంసీ కార్యాలయంలో నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ జుత్తుగ సూర్యకుమారి మాట్లాడుతూ మార్కెట్ కమిటీ కార్యాలయం అదనపు గదులు, ప్రహారి నిర్మాణం,అనపర్తి రైతు బజార్ అభివ ృద్ధి పై చర్చించి ఎమ్మెల్యే నల్లమిల్లి రామక ృషా?రెడ్డి కి నివేదించడం జరిగిందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే నల్లమిల్లి, ఏఎంసి కమిటీ సభ్యుల చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేయాల్సిన టార్పలిన్ లు వ్యవసాయ అధికారులకు అందించడం జరిగింది. ఈ సమావేశంలో ఏఎంసి వైస్ చైర్మన్ కోనాల వెంకట రెడ్డి, పాలకవర్గ సభ్యులు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్ట సగర యువజన సంఘం నూతన పాలకవర్గం నియామకం...







**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
యువజన సంఘం జగద్గిరిగుట్ట నూతన అధ్యక్షులుగా బీసం సంపత్ సాగర్ ప్రదాన కార్యదర్శిగా కె పి కిషోర్ సాగర్ కోషాదికారిగా కె సుమన్ సాగర్ ఉపాద్యక్షులు: చిలుకా చంద్రశేఖర్ సాగర్,అస్కాని శ్రీనివాస్ సాగర్,సంయుక్త కార్యదర్శులు గాఎం రాజు సాగర్సిహెచ్ సంజీవ్ సాగర్వి కిషోర్ సాగర్ కె మల్లికార్జున్ సాగర్ ఉపకోషాధికారులుగా జి చంద్రశేఖర్ సాగర్ ఎ భరత్ సాగర్ జీ చిన్నసాగర్ బి సతీష్ సాగర్ క్రిడా మరియు ప్రచారకార్యదర్శులుగా జీ వినోద్ సాగర్ సిడి రమేష్ సాగర్ కార్య నిర్వాహణ కార్యదర్శులుగా ఎ హరిక ృష? సాగర్ డి శివ సాగర్ జి భాను సాగర్ ఎస్ శివసాగర్, గౌరవ సలహాదారులు ఏ.శ్రీనివాస్ సాగర్ (రాచాల) కె శేఖర్ సాగర్ జి ప్రవీణ్ సాగర్ ఎం మురళీ సాగర్

**కార్యవర్గ సభ్యులు:**

వై రాజు సాగర్ సి హెచ్ కళ్యాణ్ డి రమేష్ సాగర్ ఎం వినోద్ సాగర్ వి పూర? చందర్ సాగర్ డి రవి సాగర్ తదితరులు నియమితులయ్యారు.

# వరంగల్ కమిషనరేట్ పరిధిలో నియంత్రణలో నేరాలు

» వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్






**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 27**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడంతో నియంత్రణలో నేరాలు వున్నాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. శనివారం భీమారంలోని శుభం కళ్యాణ వేదికలో వరంగల్ సిపి వరంగల్ పోలీస్ కమిషనరేట్ వార్షిక నివేదిక 2025 సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా శాంత భద్రతలకు సంబంధించి నివేదికలోని వివరాలను వెల్లడిస్తూ గత ఏడాదితో పోలిస్తే 0.53 శాతం స్వల్పంగా నేరాల పెరిగిందని గత ఏడాది 14,412 కేసులు నమోదు కాగా ప్రస్తుత సంవత్సరం 2025లో 14,456 కేసులు నమోదు కావడం జరిగిందని, నమోదు అయిన నేరాల్లో హత్య చేసిన దోపిడి కేసులు 4,దారి దోపిడీ 3, దోపిడిలు 16 కేసులు, దొంగతనాలు 355 కేసులు నమోదు కాబాడ్డాయి. హత్యలు 36, మానభంగాలకు సంబంధించి గత ఏడాది 145 కేసులు నమోదు కాగా ప్రస్తుతం సంవత్సరంలో 132 కేసులు నమోదు కాబడ్డాయని వీటితో పాటు వరకట్న మరణాలు, డొమెస్టిక్ నేరాలు, తగ్గు ముఖం పట్టగా, పోక్సో కేసులు గత ఏడాది 364 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 405 కేసులు నమోదు కాబడ్డాయని పోలీస్ కమిషనర్ తెలిపారు.మహిళలపై నేరాలు తగ్గు ముఖం:

గత ఏడాదితో పోలిస్తే 1504 కేసులు నమోదు కాగా, ప్రస్తుతం కేవలం 1453 కేసులు మాత్రమే నమోదు కావడం జరిగింది. దీనితో మొత్తం మీద 3.6శాతం మహిళలపై నేరాలు తగ్గు ముఖం పట్టాయని, రూ.8కోట్ల 62లక్షల విలువైన మత్తు పదార్థాలు పట్టివేత జరిగిందని, వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈఏడాదిలో 195 కేసుల్లో మొత్తం 482మందిని అరెస్టు చేయడంతో పాటు వీరిని నుండి 8.62 కోట్ల విలువగల ముత్త పదార్థాలను స్వాధీనం చేసుకోగా.., ఇందులో 1700 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారని, చోరీలకు సంబంధించి ఏడాదిలో మొత్తంలో దేశంలో వివిధ రాష్ట్రాలకు చెందిన 14 గ్యాంగ్‌లకు సంబంధించి, 33కేసులకు సంబంధించి 52 మంది నిందితులను అరెస్టు కాబడ్డారని, ముఖ్యంగా సిసిఎస్ విభాగం 84 చోరీ కేసుల్లో మొత్తం 79 లక్షల రూపాయల విలువ చోరీ సొత్తును పోలీసులు తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ట్రాఫిక్ కేసులకు సంబంధించి ఈ ఏడాది 1424 కేసుల్లో 430 మంది మ ృతి చెందగా, 1446 మంది తీవ్రంగా గాయపడ్డారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 34,282 కేసులు నమోదు కాగా ఇందులో 887 మంది జ్కెలు శిక్ష విధించడం జరిగింది. సైబర్ సైబర్ క్రైమ్ సంబంధించి 630 కేసులు నమోదు చేయబడ్డాయని సిపి తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 6040 కేసులు పరిష్కారం కాగా ఇందులో 2573 మందికి శిక్షలు ఖరారు కాబడ్డాయి. ఇందులో ప్రధానంగా 16 మందికి జీవితఖ్కెదు శిక్ష పడగా, మరో ముగ్గురికి 20 సంవత్సరాల జ్కెలు శిక్ష విధించబడింది. గతే ఏడాది కంటే మూడు శాతం అధికంగా నేరస్తులకు శిక్షలు విధింబడ్డాయని. ప్రధానం నేరాల నియంత్రణలో టాస్క్‌ఫోర్స్ పోలీసుల పనితీరు అభినందనీయమని ఈ విభాగం వివిధ నేరాలకు సంబంధించి మొత్తం 418 కేసుల్లో 978 మంది అరెస్టు చేయడంతో పోటు సూమారు 14.80కోట్ల రూపాయల స్వామగ్రి స్వాధీనం చేసుకున్నాట్లుగా పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు.

రాబోవు నూతన సంవత్సరంలో సమన్వయంతో పనిచేస్తూ ప్రజల సహకారం నేరాల నియంత్రణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, శాంతి భద్రతల పరిరక్షణే వరంగల్ కమిషనరేట్ పోలీసుల ప్రధాన లక్ష్యమని సిపి తెలిపారు. ఈ కార్యక్రమములో డిసిపిలు రాజమహేంద్ర నాయక్,కవిత,ఏ.ఎస్పీ చేతన్, అదనపు డిసిపి రవి, ప్రభాకర్, శ్రీనివాస్‌తో పాటు, ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు పాల్గొన్నారు.

9

# ఇమ్మ్యునైజేషన్ సెషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డి ఎం హెచ్ ఓ అప్పయ్య

» లెప్రసీ కేస్ డిటెక్షన్ సర్వే ని త్వరగా పూర్తి చేయాలి

» అవుట్ రీచ్ ఇమ్మ్యునైజేషన్ సెషన్, గ్రామ ఆరోగ్య పోషకాహార దినం నిర్వహించడంలో సమన్వయంతో పని చేయాలి

» హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ ఏ అప్పయ్య





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 27**

వేలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మల్లెకుదుర్ల ఉపకేంద్ర పరిధిలోని గుండ్ల సాగరంలో నిర్వహిస్తున్న ఇమ్మ్యునైజేషన్ సెషన్ ను శనివారం హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ ఏ అప్పయ్య

ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా వేలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించి పీహెచ్సీ పరిధిలోని నాలుగు ఆరోగ్యకేంద్రముల పరిధిలో నిర్వహిస్తున్న లెప్రసీ కేస్ డిటెక్షన్ సర్వే వివరాలను పరిశీలించారు. ఇప్పటివరకు 21 ,900 జనాభాకు గాను 11 ,000 వరకు నిర్వహించడం జరిగిందని వైద్యాధికారి , ఈ రెండు రోజులు పండగ కారణంగా కొంత సర్వే తగ్గిందని తెలుపగా, 50 శాతం సర్వే మాత్రమే నిర్వహించడంతో జనవరి మూడవ తేదీ లోపు తప్పనిసరిగా పూర్తి చేయాలని డిఎమ్హెచ్ ఓ ఆదేశించారు. జిల్లాలో 1,12,000 గ ృహాలను సందర్శించి 332,500 మందిని స్క్రీనింగ్ చేసి లెప్రసీ పట్ల అవగాహన కలిగించినట్లు తెలిపారు. అనంతరం గుండ్ల సాగరంలో అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న ఇమినైజేషన్ ఔట్ రీచ్ సెషన్ ను డిఎంహెచ్ఓ పరిశీలించారు. శనివారం ఇద్దరికీ టీకాలు ఇవ్వవలసి ఉండగా ఇద్దరికీ ఇవ్వవలసిన ఐదు డోసు ఇవ్వడం జరిగిందని ఏఎన్ఎం తెలియజేశారు. ఈ సందరరేగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లలు మధ్యాహ్నం భోజనం చేస్తుండగా పరిశీలించారు. క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు ,ఆశాలు అంగన్వాడీ టీచర్లు పిల్లలందరికీ పోషకాహారం అందించడంలో టీకాలు ఇప్పించడంలో గరిణీ స్త్రీల సంరక్షణలో కలిసి పని చేయాలన్నారు. వైద్యాధికారి డాక్టర్ నవీన్ హెల్త్ సూపర్వైజర్ కుమారస్వామి పాల్గొన్నారు

ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాస్ ఎంజీఎం లోని క్యాన్సర్ డే కేర్ సెంటర్ ని సందర్శించగా, డెమో వి అశోక్ రెడ్డి మడికొండ 1.2 సెంటర్ల లో జరుగుతున్న ఔట్ రీచ్ సెషన్లను సందర్శించి ఏఎన్ఎంలకు ఆశలకు వివిధ వివిధ అంశాలపై వివరించడం అలాగే, గరిణీ స్త్రీలకు బాలింతలకు అవగాహన కలిగించడం జరిగింది. హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి ఎస్ శ్రీనివాస్ వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఎల్సిడిసి సర్వేను పరిశీలించారు.

# సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరిని కలిసిన దాస్యం విజయ్ భాస్కర్

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 27**



ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరిని మాజీ కార్పొరేటర్ దాస్యం విజయ్ భాస్కర్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. వరంగల్ జిల్లా పర్యటనకు వచ్చిన నరహరి ని వడ్డేపల్లి నివాసానికి ఆహ్వానించి పూల బొకే అందించి, శాలువాతో సత్కరించారు. దివ్యాంగుల కోసం నరహరి చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి చర్చించారు. సీనియర్ ఐఏఎస్ అధికారిగా నరహరి చేస్తున్న సేవలను కొనియాడారు. పలు సామాజిక, రాజకీయ అంశాలపై నరహరితో చర్చించారు.

# వడ్డేపల్లి-ఉనికిచెర్ల ఫిల్టర్ రహదారిలో తరచూ జరుగుతున్న ప్రమాదాలపై నివారణ చర్యలు

- ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు
- మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, రిఫ్లెక్టర్ స్టడ్స్ ఏర్పాటు చేయాలి
- రహదారి పక్కన స్ట్రీట్ లైటింగ్ మెరుగుదల, అవసరమైన చోట రహదారి విస్తరణ
- వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వేగ నియంత్రణతో ప్రయాణించాలి
- నిజనగర మేయర్ సుధారాణి, జె డబ్ల్యు ఎం సి కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే నాగరాజు





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 27**

వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు తెలిపారు. హన్మకొండ వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ నుంచి ఉనికిచెర్ల వరకు ఉన్న రహదారిలో వరుసగా జరుగుతున్న ప్రమాదాల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో, నేడు నగర మేయర్ గుండు సుధారాణి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే నాగరాజు రహదారిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. రోడ్డు ఇంజనీరింగ్ లోపాల వల్ల అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. ప్రమాదాలకు కారణమైన బ్లాక్ స్పాట్‌లను గుర్తించి, శాశ్వత పరిష్కార దిశగా చర్యలు చేపడతామని చెప్పారు. పోలీసు అధికారిగా తన అనుభవాన్ని ఉపయోగించి మున్సిపల్, ఆర్ అండ్ బి, పోలీసు శాఖల అధికారులతో కలిసి సమస్యలను సమీక్షించి అవసరమైన సూచనలు చేశామని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా అన్ని శాఖల సమన్వయంతో తగిన చర్యలు తీసుకుంటామని, వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ అధికారులకు సహకరించాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రేపు జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో సమయం దొరికినప్పుడు ఖచ్చితంగా రోడ్డు ప్రమాదాల గురించి సీఎం ద ృష్టికి తీసుకువెళ్లి సమస్యలు శాశ్వతంగా పరిష్కార దిశగా క ృషి చేస్తాను అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, ఆర్ అండ్ శాఖ అధికారులు, అధికారులు నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట బీఆర్ఎస్ సభలో.. ఎంపీ వద్దిరాజు ఉత్తేజిత ప్రసంగం



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 27**

మానుకోటకు గులాబీ సునామీ వచ్చిందని, బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు సభకు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.కొత్తగా ఎన్నికైన సర్పంచులు,ఉప సర్పంచులు, వార్డ్ సభ్యుల సన్మానసభకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిసి అన్ని వర్గాల ప్రజలు స్వఛరేదంగా తరలి రావడం జరిగిందన్నారు.ఈ సన్మానసభకు హాజరయ్యేందుకు ఎంపీ రవిచంద్ర హైదరాబాద్ నుంచి పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు కే.టీ.రామారావు తదితర ప్రముఖులతో కలిసి విచ్చేశారు.ఈ సందరరేగా పాలకుర్తి నియోజకవర్గం పెద్ద వంగర, తొర్రూరులలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మహబూబాబాద్ శివార్లలో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావుల ఆధ్వర్యాన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేటీఆర్ కు ఘన స్వాగతం పలికారు.సభాస్థలి వద్ద గులాబీ కండువాలు ధరించిన వేలాది మంది పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ, కేరింతలు కొడుతూ అపూర్వ స్వాగతం చెప్పారు.మాజీ ఎంపీ మాలోతు కవిత అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, గులాబీ శ్రేణుల ఉత్సాహం చూస్తుంటే రానున్న అన్ని ఎన్నికల్లోనూ కూడా బీఆర్ఎస్ విజయఢంకా మోగించడం ఖాయంగా కనిపిస్తున్నదన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చిన్న మీటింగ్ పెట్టి మాట్లాడితేనే ముఖ్యమంత్రి,మంత్రులంతా భయపడిపోయి వరుసగా ప్రెస్ మీట్లు పెట్టారని ఎంపీ వద్దిరాజు చెప్పారు.కేసీఆర్ మార్గదర్శనంలో మంత్రిగా కేటీఆర్ హైదరాబాద్ ను అమెరికాలోని నగరాలకు ధీటుగా అభివ ృద్ధి చేశారన్నారు.తన ప్రతిభాపాటవాలతో ప్రజలందరి అభిమానాన్ని చూరగొన్న కేటీఆర్ ఫ్యూచర్ ఆఫ్ తెలంగాణ అని ఎంపీ రవిచంద్ర కొనియాడారు. ఢిల్లీలో వాతావరణ కాలుష్యం ప్రమాద స్థాయికి చేరిందని,అక్కడ రెండు రోజులు ఉంటే రోగాల బారినపడ్తామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్న మాటలను ఈ సందరరేగా ఎంపీ రవిచంద్ర ప్రస్తావించారు. దేశంలోని ఇతర అన్ని నగరాల కంటే హైదరాబాద్ వాతావరణం బాగుంటుందని,నివాసయోగ్యమైనదని ఎంపీ వద్దిరాజు వివరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన పట్ల బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతో పాటు అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారని,ఛీదరించుకుంటున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా బీసీలకిచ్చిన ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ సర్కార్ నెరవేర్చలేదని ఆయన మండిపడ్డారు.ఇక ముందు జరిగే ఎన్నికలన్నీ కూడా పార్టీ గుర్తుతోనే జరుగుతాయని,అందరూ కూడా కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ కు ఘన విజయం చేకూర్చాల్సిందిగా ఎంపీ రవిచంద్ర పిలుపునిచ్చారు. ఈ సందరరేగా ఎంపీ వద్దిరాజు “జై తెలంగాణ జైజై తెలంగాణ”, “వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి”, “జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్” అంటూ చేసిన నినాదాలకు పార్టీ శ్రేణుల నుంచి విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు,మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు,రెడ్యానాయక్,సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, హరిప్రియ నాయక్ తదితరులు ప్రసంగించారు.ఈ సందరరేగా సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డ్ సభ్యులను కేటీఆర్ తదితర ప్రముఖులు శాలువాలతో సత్కరించి హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# వ్యక్తిగత విమర్శలతో రాజకీయాలను దిగజారుస్తున్నారు

» అటల్ బిహరి వాజ్ పేయిని సూర్తిగా తీసుకోవాలి

» కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 27**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు వ్యక్తిగత విమర్శలతో రాజకీయాలను దిగజారుస్తున్నారని కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి విమర్శించారు. ఆయా పార్టీల నేతలు ఒకరిపై ఒకరు చేసుకుంటున్న దూషణలతో ప్రజలు సిగ్గుతో తలదించుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఆటల్ బిహరి వాజ్ పేయ్ 101వ జయంతి సందరరేగా కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం నింబోలిఅడ్డలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందరరేగా వాజ్ పేయి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జీహెచ్ఎంసీ స్వీపర్స్ కు చీరలు, పండ్లు, బట్టలను కేంద్రమంత్రి పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ హితం కోసం అనేక సంస్కరణలు తీసుకొచ్చిన మహనీయుడు వాజ్పేయి అని కొనియాడారు. దేశ భద్రతకు పెద్ద పీట వేశారని గుర్తు చేశారు. విమర్శలకు తావు లేకుండా అందరి మన్ననలు పొందిన గొప్ప నాయకుడు వాజ్ పేయి అని అన్నారు. నేటి రాజకీయ పార్టీల నేతలు వాజ్పేయి ప్రసంగాలు వినాలని సూచించారు. వాజ్ పేయిని స్ఫూర్తిగా తీసుకుని రాజకీయ నేతలు ముందుకు వెళ్లాలని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతల దూషణలను మేధావి వర్గం ఖండించాలని అన్నారు. అలాంటి నాయకులను రాజకీయాల నుంచి బహిష్కరించాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి డాక్టర్ ఎన్. గౌతమ్ రావు, జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి, ఉపాధ్యక్షుడు కన్నె రమేష్ యాదవ్, ఎ. అజయ్ కుమార్, ఎ.సూర్యప్రకాష్ సింగ్, సి. నందకిషోర్ యాదవ్, సి. వినోద్ యాదవ్, సుభాష్ పటేల్, శీర్ సాగర్, అరవింద్, హాజారి బాబు, వాసు, దిలీప్, బి.బీమ్ రాజ్, ఆర్.సంతోష్, శ్రీకాంత్, ఎస్.రవియాదవ్, మల్లికార్జున్, లక్ష్మణ్, నందు, దీపక్, పంకజ్, రాజ్కుమార్, రాము, లావణ్య, శాంతాబాయి. సారిక, వరలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ఆదివారం డిసెంబర్ 28 2025

# తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాల్గవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేద్దాం ?

## – పెద్దపల్లి జిల్లా కేంద్రం, కాచపూర్ లో కరపత్రం ఆవిష్కరణ

**తెలుగు వెలుగు , పెద్దపల్లి జిల్లా ప్రతినిధి డిసెంబర్, 27,2025**

తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాల్గవ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం పెద్దపల్లి జిల్లా కేంద్రం, అమరవీరుల స్తూపం వద్ద, కాచాపూర్ గ్రామంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య లు మాట్లాడుతూ

ప్రజాస్వామిక తెలంగాణకై ఏర్పాటైన తెలంగాణ ప్రజా ఫ్రంట్ 2010 నుండి ఇప్పటివరకు ఎన్నో ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించింది. భూమిలేని నిరుపేదలకు భూ పంపకం, పోడు భూములు, అందరికీ ఉచిత విద్య,ఉచిత వైద్యం వనరుల విధ్వంసం గురించి ఓపెన్ కాస్టకు వ్యతిరేకంగా,



నిర్వాసితుల సమస్యలపై మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు నిర్మించిన చరిత్ర తెలంగాణ ప్రజా ఫ్రంట్ కు ఉందన్నారు.

ఈ క్రమంలోనే భువనగిరి డిక్లరేషన్,సూర్యాపేట డిక్లరేషన్, వరంగల్ డిక్లరేషన్ తో సమాజంలో పెద్ద కదలికలను తీసుకొచ్చాయన్నారు. మేధావులు ఒకవైపు కవులు, కళాకారులు మరోవైపు సాహిత్య కృషి చేస్తూ జనసభ, తెలంగాణ ఐక్యవేదిక, తెలంగాణ సంస్కృతి వేదిక, తెలంగాణ స్టడీ ఫోరమ్ వంటి సంస్థలు తెలంగాణ ఉద్యమాన్ని సజీవంగా ఉంచడంలో కృషి చేశాయన్నారు.

బెల్లి లలిత, ఐలన్న, కనకాచారి, చంద్రమౌళి,



సుదర్శన్, నల్ల వసంత్, పులిమామిడి మద్దిలేటి, వెంకటేశ్వర్లు, ఆకుల భూమన్న ప్రజాయుద్ధ నౌక గద్దర్, ప్రొఫెసర్ జివన్ సాయిబాబా వరకు ఎందరో తెలంగాణ కోసం ఉత్తమ ప్రాణాలను ధారబోశారన్నారు.

ఈ నేపథ్యంలో తేదీ. 28,29 డిసెంబర్, 2025నా హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాలుగవ రాష్ట్ర మహాసభలకు సిద్ధమైంది.

ఈ సభకు అధ్యక్షులుగా రాచమోని నాగభూషణం ప్రధాన వక్తలుగా విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి, , పౌర హక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రొఫెసర్ ఖాసీం,పాశం యాదగిరి,తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు రమణాల లక్ష్మయ్య, మెంతేన సంజీవ రావు మాట్లాడుతారని ఈ సభల ద్వారా మరొకసారి తెలంగాణ ప్రజలకు ప్రజాస్వామ్య తెలంగాణ లక్ష్యాన్ని గుర్తు చేయదలచామని అన్నారు.

ఆ వైపుగా తెలంగాణ సమాజం పునరంకితం అయ్యి పోరాడే ప్రజలకు మార్గదర్శకంగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ ముందుంటుందని స్పష్టం చేస్తూ ఇందుకై మీ అందరి సహాయ,సహకారాలు హార్థికంగా, ఆర్థికంగా అందదండల అందించి, పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, రైతులు, కూలీలు, మహిళలు, యువజన, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయగలరని విజ్ఞప్తి చేసారు.

**ఈ కార్యక్రమం లో**

1) పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి
2) తెలంగాణ ప్రజా ఫ్రంట్
పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య
3)తెలంగాణ ప్రజా ఫ్రంట్
పెద్దపల్లి జిల్లా కార్యదర్శి
పులిపాక రవీందర్
4)తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు
గాండ్ల మల్లేశం
జిల్లా కమిటీ సభ్యులు కె.రాజు, బి. సుధాకర్
5) రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి ముడిమడుగుల మల్లన్న, ఎరుకల రాజన్న
6) విప్లవ రచయితల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య
7) పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు , నారా వినోద్
8) పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ సహాయ కార్యదర్శి రెడ్డిరాజుల సంపత్, జిల్లా కమిటీ సభ్యులు బండి శంకర్, శ్రీపతి రాజగోపాల్
9) తెలంగాణ ప్రజా ఫ్రంట్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి పార్వతి
ఇతర ప్రజా సంఘాల నాయకులు సతీష్, నరేష్ పాల్గొన్నారు

# దండేపల్లి ముద్దుబిడ్డ

## – అమరుడు కామ్రేడ్ గడ్డం అశోక్ అలియాస్ పోతరాజు డిసెంబర్ 30న వర్ధంతి

**తెలుగు వెలుగు ఎల్కతుర్తి మండల ప్రతినిధి డిసెంబర్ 27, 2025**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామానికి చెందిన అమరుడు గడ్డం అశోక్ అలియాస్ పోతరాజు రాజ్యం చేసిన బూటకపు ఎన్కౌంటర్లో డిసెంబర్ 30న అమరుడైనాడు.

నవంబర్ 1 2000 సంవత్సరంలో ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో మంథని ముత్తారం ఎల్ జి ఎస్ దళాన్ని పోలీసులు చుట్టుముట్టి పోలీసులు ఏకపక్షంగా జరిపిన కాల్పుల్లో ఏడుగురు మహిళ కామ్రేడ్స్ అమరులైనారు, ఆ ఎన్కౌంటర్లో తీవ్ర గాయాల పాలై తప్పించుకున్న అశోక్ చికిత్స నిమిత్తం గోదావరిఖని వెళ్తే అక్కడ ఇచ్చిన ఒక ద్రోహి సమాచారంతో వల పన్ని పట్టుకొని చిత్రహింసల గురిచేసి ఈ రాజ్యం డిసెంబర్ 30న రానాపూర్ గ్రామ సమీపంలో బూటక ఎన్కౌంటర్ చేసింది.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామానికి చెందిన అమరుడు గడ్డం అశోక్ అలియాస్ పోతరాజు తన విద్యాభ్యాసాన్ని పదవ తరగతి వరకు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో కొనసాగింది, ఇంటర్ విద్యను హన్మకొండ ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ విద్యను ఆర్%ఽ% సైన్స్ కళాశాలలో కొనసాగించాడు. ప్రాథమిక విద్యార్థి





దశలోనే గ్రామాలలో జరుగుతున్న అన్యాయాల అసమానతల అంటరానితనంపై మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలను భూస్వామ్య దోపిడీ దౌర్జన్యాలపై పోరాడాలని వారి దోపిడీకి అడ్డుకట్టు వేయాలని సమానత్వం తీసుకురావాలని ఆశయం ఉండేది.

తన కళాశాల విద్యాభ్యాసం చేస్తున్న క్రమంలో రాడికల్ స్టూడెంట్ యూనియన్ లో చేరి అనేక పోరాటాలు నిర్వహించాడు రాజ్యం పెట్టిన తీవ్రమైన నిర్బంధం కారణంగా అప్పటి పీపుల్స్ వార్ హుజరాబాద్ దళంలో పూర్తిస్థాయి సభ్యుడిగా 1996లో అజ్ఞాతంలోకి వెళ్ళిపోయాడు. అనతి కాలంలోనే హుస్నాబాద్ ఏరియా కమిటీ సభ్యుడిగా మంథని ముత్తారం ఎల్ జి ఎస్ కమాండర్ గా బాధ్యతలు నిర్వహించాడు.

అశోక్ అలియాస్ పోతరాజు ఆశయాలను కొనసాగిద్దామని డిసెంబర్ 30న దండేపల్లి గ్రామంలో జరిగే 25వ వర్ధంతికి బంధుమిత్రులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు ,విప్లవ మిత్రులు హాజరై జోహార్లు అర్పించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# ఇక సాఫీగా అఫిలియేషన్

**తెలుగు వెలుగు హైదరాబాదు ప్రతినిధి డిసెంబర్ 27,2025**

ప్రైవేటు జూనియర్ కాలేజీల విద్యార్థులకు తప్పిన ఆందోళన

సతాలీతాలిచ్చిన ఇంటర్‌బోర్డు నిర?యం

గృహ, వాణిజ్య సముదాయాల్లో నిర్వహిస్తున్న కళాశాలల సంఖ్య 10 లోపే.. విద్యా సంవత్సరం ప్రారంభం కావడమే ఆలస్యం.. ప్రైవేటు జూనియర్ కళాశాలల అనుబంధ గుర్తింపు వ్యవహారం ఇంటర్‌బోర్డుకు తలనొప్పిగా మారేది. అగ్నిమాపకశాఖ నిబంధనల ప్రకారం లేని భవనాల్లో కొనసాగుతున్న కళాశాలల్లో అగ్నిప్రమాదం జరిగితే.. విద్యార్థులకు రక్షణ ఏదీ? అన్న ప్రశ్న తలెత్తేది. అగ్నిమాపకశాఖ ఎన్‌వోసీ ఇచ్చేది కాదు.. ఇంటర్‌బోర్డు వాటికి అఫిలియేషన్ ఇవ్వదు.. ఫలితంగా అలాంటి కళాశాలల్లో చేరిన వేల మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు 'పరీక్షలకు అనుమతిస్తారో.. లేదో..' అన్న ఆందోళనతో సతమతమయ్యేవారు. దశాబ్దకాలంగా ఇదే పరిస్థితి. ఇటీవల ఈ సమస్యకు ప్రభుత్వం దాదాపు చరమగీతం పాడింది.ఏమిటీ సమస్య.. రాష్ట్రంలో 1,200 వరకు ప్రైవేట్ జూనియర్ కళాశాలలు నడుస్తుండగా.. వాటిలో సుమారు 400 వరకు గృహ, వాణిజ్య సముదాయాల్లో.. అంటే అపార్ట్‌మెంట్లు, కమర్షియల్ కాంప్లెక్స్‌లలో కొనసాగేవి. ఏటా వాటి సంఖ్య కొంత తగ్గుతూ వస్తుండగా.. ఈ ఏడాది 209కి చేరింది. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న భవనాల్లో కొనసాగుతున్నందున వాటికి అగ్నిమాపకశాఖ ఎన్‌వోసీ ఇవ్వకపోవడంతో ఇంటర్‌బోర్డు అఫిలియేషన్ (అనుబంధ గుర్తింపు) మంజూరు చేసేది కాదు. విద్యార్థులు మాత్రం వాటిలో చేరేవారు. చివరివరకు ఇదే పరిస్థితి కొనసాగించి.. పరీక్షలకు కొద్దిరోజుల ముందు వాటికి ఈ ఒక్క సంవత్సరానికి మినహాయింపు అని ప్రభుత్వం షరతులతో అనుమతి ఇస్తూ వస్తుండేది. దీనిపై ఏటా విమర్శలు వస్తుండటంతో ఈసారి ప్రభుత్వ ఆమోదంతో ఇంటర్‌బోర్డు కీలక నిర?యం తీసుకుంది. అలాంటి కళాశాలలకు అనుబంధ గుర్తింపునకు 2025-26కి దరఖాస్తు చేసుకోవడానికి వీల్లేకుండా బ్లాక్ చేసింది. దాంతో బోర్డు వెబ్‌సైట్‌లో అవి కనిపించవు. అదే సమయంలో వాటికి మూడు అవకాశాలు ఇచ్చారు. 1. ఇప్పుడున్న మండల పరిధిలోని ఇతర భవనాల్లోకి మారడం. 2. జిల్లావ్యాప్తంగా ఏదైనా ప్రదేశానికి మార్చడం (హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాలకే). 3. ప్రస్తుతం కొనసాగుతున్న భవనంలో దుకాణాలు, నివాసాలు ఉంటే వాటిని ఖాళీ చేయించి కళాశాల యాజమాన్యం తీసుకోవడం. లేనిపక్షంలో కళాశాలను మూసివేసుకోవడమేనని స్పష్టం చేసింది. దాంతో అధిక శాతం కళాశాలలు ఇతర భవనాల్లోకి మారాయి. కాగా పలు కాలేజీలు అగ్నిమాపకశాఖకు దరఖాస్తు చేసుకొని ఎన్‌వోసీ పొందాయి. మొత్తానికి 10లోపు మాత్రమే మిగిలిపోయాయని బోర్డు వర్గాలు తెలిపాయి.

ఇవీ ప్రయోజనాలు..

ఏటా కళాశాలలు తెరిచే నాటికే అనుబంధ గుర్తింపు ప్రక్రియ పూర్తవుతుంది. రాష్ట్రంలో ఏయే కళాశాలలకు అనుమతి ఉందన్న విషయం ముందే తెలుస్తుంది.

నిబంధనల ప్రకారం ఉన్న భవనాల్లో కళాశాలలు ఉండటం వల్ల అగ్ని ప్రమాదాలు వంటివి జరిగినా రక్షణ చర్యలుంటాయి.

# పిల్లలు అశ్లీల చిత్రాలు చూడటాన్ని అడ్డుకునేలా సాఫ్ట్‌వేర్ తప్పనిసరి



**తెలుగు వెలుగు మద్రాస్ ప్రతినిధి డిసెంబర్ 27, 2025**

కేంద్ర ప్రభుత్వానికి మదురై ధర్మాసనం సూచనలు పిల్లలు ఆన్‌లైన్‌లో అశ్లీల చిత్రాలు చూడటాన్ని అడ్డుకునేలా సాఫ్ట్‌వేర్ తప్పనిసరి అని కేంద్ర ప్రభుత్వానికి మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం సూచించింది. విజయకుమార్ అనే వ్యక్తి ఈ అంశంపై ప్రజాహిత వ్యాజ్యం దాఖలు చేశారు. జాతీయ బాలల సంరక్షణ చట్టం ప్రకారం ఇలాంటి అశ్లీల వీడియోలను అడ్డుకునేలా సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించాలంటూ కేంద్ర సమాచార, ప్రసారాల మంత్రిత్వశాఖ కార్యదర్శి, హోంశాఖ కార్యదర్శి, జాతీయ, తమిళనాడు బాలల హక్కుల సంరక్షణ కమిషన్ల సభ్యత్వ కార్యదర్శులు, ఇంటర్నెట్ సర్వీసెస్ ప్రొవైడర్ల సంఘం కార్యదర్శి తదితరులకు ఆదేశించాలని కోరారు. ఈ పిటిషన్‌ను విచారించిన న్యాయమూర్తులు జస్టిస్ జయచంద్రన్, జస్టిస్ కె.కె.రామకృష?న్‌లతో కూడిన ధర్మాసనం.. కేంద్ర ప్రభుత్వం 2017లో జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఇలాంటి వివాదాస్పదమైన వీడియోలను అడ్డుకోవడానికి మార్గాలు ఉన్నాయని తెలిపింది. అశ్లీల చిత్రాలను పిల్లలు చూడటాన్ని పూర్తిగా అడ్డుకోవడానికి మార్గం సుగమం చేసే సాఫ్ట్‌వేర్ తప్పనిసరి అని పేర్కొంది. ఇలాంటి జుగుప్సాకరమైన దృశ్యాలను చూడటం, మానుకోవడం వారివారి ఇష్టం, హక్కుకు సంబంధించిన విషయమైనా ఇలాంటి వీడియోలను పిల్లలు చూస్తే దుష్ప్రభావానికి గురవుతారని పేర్కొంది. ఆస్ట్రేలియా తరహాలో 16 ఏళ్లలోపు పిల్లలు ఆన్‌లైన్‌ను చూడటాన్ని కేంద్ర ప్రభుత్వం నిషేధించాలని, అప్పటివరకు ఈ విషయమై పిల్లలకు అవగాహన కల్పించే కార్యక్రమాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, బాలల హక్కుల కమిషన్ వంటివి చేపట్టాలని సూచించింది.

# నేడు, రేపు వణుకుడే..

**తెలుగు వెలుగు హైదరాబాదు ప్రతినిధి డిసెంబర్ 27,2025**



13 జిల్లాలకు 'ఆరెంజ్' హెచ్చరికలు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో శని, ఆదివారాల్లో చలి తీవ్రత మరింత పెరగనుంది. రాత్రి పూట ఉష్?గ్రతలు సాధారణం కన్నా 3 డిగ్రీల వరకు పడిపోతాయని వాతావరణ నిపుణులు తెలిపారు. 13 జిల్లాల్లో కనిష' ఉష్?గ్రతలు 10 డిగ్రీల లోపు నమోదయ్యే అవకాశాలున్నాయి. ఈ జిల్లాలకు 'ఆరెంజ్' రంగు హెచ్చరికలు జారీ చేశారు. గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు 7 జిల్లాల్లో 10 డిగ్రీల లోపు ఉష్?గ్రతలు నమోదయ్యాయి. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా గిన్నెధరిలో 7.3, సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 7.8, రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం రెడ్డిపల్లిలో 8.9 డిగ్రీల సెల్సియస్ ఉష్?గ్రతలు నమోదయ్యాయి.

# స్వీపర్ల సర్వీసులను క్రమబద్ధీకరించాలి వేతన ప్రయోజనాలన్నింటినీ చెల్లించాలి: హైకోర్టు

**తెలుగు వెలుగు హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 27, 2025**

జడ్పీ, పంచాయతీ శాఖల పరిధిలో మూడు దశాబ్దాలుగా స్వీపర్లుగా పనిచేస్తున్నవారు తమ సర్వీసులను క్రమబద్ధీకరించాలంటూ సమర్పించిన వినతుల్ని పరిశీలించడంలో అధికారులు విఫలమయ్యారని హైకోర్టు ఇటీవల అసంతృప్తి వ్యక్తం చేసింది. 30 ఏళ్లుగా తాత్కాలిక సేవలందిస్తున్నా తమ సర్వీసును ఖాళీల్లో క్రమబద్ధీకరించకపోవడాన్ని సవాలు చేస్తూ ఎస్.అశోక్ మరో 38 మంది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ సూరేపల్లి నంద విచారణ చేపట్టారు. పిటిషనర్ల తరపు న్యాయవాది సీహెచ్.గణేశ్ వాదనలు వినిపిస్తూ.. తమ సర్వీసును



పరిగణనలోకి తీసుకుని చివరి గ్రేడ్ అయిన అటెండర్/వాచ్‌మెన్ పోస్టుల్లో క్రమబద్ధీకరించాలని కోరినా పట్టించుకోలేదన్నారు. ఉమాదేవి కేసులో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 10 ఏళ్ల తాత్కాలిక సర్వీసు పూర్తయినవారిని క్రమబద్ధీకరించాల్సి ఉందన్నారు. దీనికి సంబంధించి ఇదే హైకోర్టు పలు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. వాదనలను విన్న న్యాయమూర్తి సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకుంటూ స్వీపర్లుగా పనిచేస్తున్న పిటిషనర్ల సర్వీసును పరిగణనలోకి తీసుకుని క్రమబద్ధీకరించి ఇంక్రిమెంట్‌లతో సహా అన్ని వేతన ప్రయోజనాలు చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారు. క్రమబద్ధీకరణ నిమిత్తం వినతి పత్రాలతో సహా అన్ని ఆధారాలను అధికారులకు సమర్పించాలంటూ పిటిషనర్లను ఆదేశించారు.

# జర్నలిస్టుల అక్రమ అరెస్టులు ఆపాలి

## వారిని వెంటనే విడుదల చేయాలి: హరీశ్ రావు

**తెలుగు వెలుగు హైదరాబాద్,డిసెంబరు27**

రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల అక్రమ అరెస్టులను బీఆర్ఎస్ పార్టీ తరపున మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. డెస్క్ జర్నలిస్ట్‌ల న్యాయమైన పోరాటానికి తమ పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. 'జీవో 252 సవరణను డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేస్తున్న జర్నలిస్ట్‌లను అక్రమ అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నాం. స్తున్నాం. జర్నలిస్టులకు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 26,000 అక్రిడిటేషన్ కార్డు లు ఇచ్చారు. రిపోర్టింగ్ జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు అనే బేధం లేకుండా అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చారు కేసీఆర్. కానీ, రేవంత్ రెడ్డి అక్రిడిటేషన్ కార్డులను 10 వేలకు తగ్గిస్తామని చెప్పడం దుర్మార్గం. డెస్క్ జర్నలిస్ట్‌లకు జరుగుతున్న ఈ అన్యాయాన్ని బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం. సోషల్ మీడియా, యూట్యూబ్ జర్నలిస్టులను టెర్రరిస్టులుగా పోల్చడం దారుణం. జర్నలిస్టుల పోరాటానికి బీఆర్ఎస్ పూర్తిగా మద్దతు తెలుపుతుంది. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో జర్నలిస్టుల తరపున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తాం' అని ఎమ్మెల్యే వెల్లడించారు.

# గ్రామల్లో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేయాలి :- సిర్పూర్ ఎమ్మెల్యే ,పాల్వాయి హరీష్ బాబు.



**తెలుగు వెలుగు ,కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (డిసెంబర్ 27 ,2025)**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, దహేగాంమండల కేంద్రంలో శనివారం రోజున రైతు వేదికలో ఈరోజు 29 మంది గిరిజన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను , సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా గెలిచిన సర్పంచులకు పలు సూచనలు చేశారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాల్లో అభివ ృద్ధి జరగాలని, తరతమ భేదాలను మర్చిపోవాలని అభివ ృద్ధి కి అందరూ పాటుపడాలని హితవు పలికారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో సీ.సీ రోడ్లు , డ్రైన్లు నిర్మించనున్నామని, ప్రతిపాదనలు పంపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నస్రుల్లా, ఎంపీఓ శ్రీనివాస్, ఏఈ సందీప్, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు రాపర్తి జయలక్ష్మీ, దందేర శంకర్, దుర్గం మల్లీశ్వరి, కొద్దని మల్లక్కా, ఇస్లావత్ గోపాల్, నయికిని సత్యనారాయణ, సేగం భారతి, కుమ్మరి సతీష్, ఉప సర్పంచ్లు దందేర మహేష్, పరమేష్, అంకులు, భాజపా మండల అధ్యక్షులు లగ్గాం దామోదర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పథకాన్ని బలోపేతం చేయాలి!

- కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దు చేయాలి?
- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, భూపాల్.

**తెలుగు వెలుగు, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (డిసెంబరు 27,2025)**

కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా శనివారం రోజున కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తాలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ కార్మికులను కట్టు బానిసలుగా చేసే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలనీ డిమాండ్ చేసారు. పనిదినాన్ని 8 గంటల నుంచి 12 గంటలకు పెంచడమంటే, ఫ్యాక్టరీల యజమానులకు అనుకూలంగా చట్టాన్ని మార్చడమేనని పేర్కొన్నారు. ఈ చట్టాల వలన కనీస వేతనాలు అమలు కావని, ఎలాంటి నోటీసులు లేకుండా కార్మికులను తొలగించే




హక్కును కంపెనీ యజమానులకు కల్పించారనీ అన్నారు. రైతు ఉద్యమం నిర్వహించనట్లే, కార్మికులు సంఘటితమై ఐక్య ఉద్యమ పోరాటాలు నిర్వహించి. రైతు, కార్మిక నల్ల చట్టాలు రద్దు చేయాలని కోరుతూ కొత్త చట్టాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అదే విధంగా

ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ వీబి-జీ-రాం-జీ పథకం పేరుతో కేంద్రం నుంచి ఇవ్వాల్సిన 90 శాతం నిధులను తగ్గించి 60 శాతానికి కుదిస్తూ రాష్ట్రాలు 40% నిధులు ఇవ్వాలని చట్టాన్ని మార్చారు. గతంలో కేంద్రమే 90% నిధులు, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకానికి ఇచ్చేవారని ,ఈరోజు కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్ట పేరు మారుస్తూ కూలీల పొట్ట కొడుతూ మళ్లీ గ్రామాలలో భూస్వాముల మీద ఆధారపడే బ్రతుకులు తేవడానికి ప్రయత్నిస్తోందని, ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూకేంద్ర బిజెపి సర్కార్ చేసిన నిర?యాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పేద కూలీల పక్షాన నిరసనలు వ్యక్తం చేస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జె రాజేందర్,సిఐటియు జిల్లా సహాయక కార్యదర్శి వెలిశాల క్రిష?మాచారి. సిఐటియు జిల్లా నాయకులు ముంజం శ్రీనివాస్ కూశన రాజన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టికానంద్ గొడిసెల కార్తీక్ జిల్లా కమిటీ సభ్యురాలు మంజుల నాయకులు రాజ్ కుమార్ దుర్గం నిఖిల్ ఐద్వా జిల్లా కార్యదర్శి దుర్గం అనిత జిల్లా సహాయక కార్యదర్శి నంది పద్మ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి అశోక్ ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వాడుకాపురం చంద్రమౌళి అమరుడై నేటికి 16 సంవత్సరాలు.

**- ఒకానొక సందర్భంలో నేను పేపర్లో చదివిన విషయము.**




చంద్రమౌళి అన్న చదువుకున్న స్కూల్లో.ఒకరోజు టీచరు పిల్లలను ఉద్దేశించిఈ విధంగా మాట్లాడినాడట.

పిల్లలు మీరందరూ గొప్ప గొప్ప చదువులు చదువుకొని

ఈ సమాజం కోసం పాటుపడాలనిఎందుకు మీకు ఆదర్శంవాడు కాపురం చంద్రమౌళి గారు అని.అతని లాగా మీరు ఎంతో ఎదిగిసమాజ సేవకు అంకితం కావాలనిపిల్లలను ఉద్దేశించి చెప్పినట్లుతెలిసినది.

మరుసటి రోజునపోలీసు జీపుల్లో ఒక పోలీసు అధికారి వచ్చి ఆ యొక్క టీచర్ను పిలిపించి మీరు పిల్లలకువిప్లవ పాఠాలు నేర్పిస్తున్నట్టు మా ద ృష్టికి వచ్చినది.మొదటిసారి కాబట్టిక్షమించుతున్నాము.ఇలాంటి పరిణామాలు మళ్ళీ ఒకసారి జరుగుతేమిమ్ములను కటకటాల వెనుకకు ఉన్నట్టు తాము.అప్పుడు టీచర్ ఈ విధముగా బదులిచ్చినాడట.సార్ నాకు ఒక విషయం తెలియదు మీరు నాకు అర్థమయ్యే విధంగా చెప్పండి.మీరు మీ పాలన వ్యవస్థఅన్ని సౌమ్యంగానడిచినట్లు అయితే.ఊరు తీవ్రవాదులుగా మారరు.నీ పాలన కరెక్టు ఉన్నట్లు అయితేప్రజలకు ఇన్ని కష్టాలు ఎందుకు వస్తాయి.ప్రజలందరూ వాళ్ళ దగ్గరికి ఎందుకు వెళు తున్నారు.ఆ పైన మీరు ద ృష్టి సాలించండి.

నాలాంటి బడిపంతులపైనమీరు ఎంత కోపం చేసినా ప్రయోజనం ఉండదు.మీరు అన్నట్లుగా చట్టం చట్టం తన పని తాను చేస్తుంది.అదే జరగనివ్వండి నేను కోర్టులో తెలుసుకుంటాను.అని బదులు ఇవ్వడంతో వచ్చినటువంటి అధికారిఇక్కడి నుండి వెళ్లినట్టు.అప్పట్లో ఈ వార్త మీడియా పేపర్ వాళ్ళు.చక్కగా వివరణ ఇచ్చినారు.ఈరోజు ఆ విషయం గుర్తుకు రావడంతోమీ అందరితో షేర్ చేసుకోవాలనిపించింది.వర్కాపురం చంద్రమౌళి గారు.గొప్ప నాయకుడు.ప్రజల్లో తరగతి ముద్ర వేయించుకున్నాడు.అన్నగారికి జోహార్లు.

# 45 రోజుల్లోపు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించాలి -



- లేని ఎడల ఇండ్లను రద్దు చేస్తాం?
- సిర్పూర్ ఎమ్మెల్యే,పాల్వాయి హరీష్ బాబు.

**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( డిసెంబర్ 27 ,2025)**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా,కాగజ్ నగర్ మండలంలోని జంబుగా రైతు వేదికలో శనివారంరోజున, 23 మంది గిరిజన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను , సిర్పూర్ శాసనసభ్యుడు పాల్వాయి హరీష్ బాబు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులందరూ 45 రోజుల్లోపు ఇండ్ల నిర్మాణం ప్రారంభించాలని, లేనిపక్షంలో వారి ఇండ్ల కేటాయింపు రద్దుచేసి వేరే వారికి అవకాశం ఇస్తామని తెలిపారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రతి గ్రామ పంచాయతీకి 20 ఇండ్లకు తక్కువ కాకుండా ఇండ్లు మంజూరు చేస్తామని, లబ్ధిదారులందరూ వేగంగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకొని శాశ్వత నివాస గ ృహాలు నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంపీఓ గౌరీశంకర్, సర్పంచులు గజ్జి లింగయ్య, భాజపా మండల అధ్యక్షులు పుల్ల అశోక్, మాజీ సర్పంచ్ ధోతుల శ్రీనివాస్, బి జె పి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫిబ్రవరిలో పురపోరు

**తెలుగు వెలుగు హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 27,2025**

జీహెచ్ఎంసీతో కలిపి రెండో వారంలో నిర్వహణ విద్యార్థులకు పరీక్షలు మొదలయ్యేలోగా పూర్తి చేయాలన్న భావనలో ప్రభుత్వం అప్పటికి పాలకవర్గాలుండే నాలుగుచోట్ల మినహాయింపు పంచాయతీ ఎన్నికల ఫలితాలతో ఉత్సాహంగా ఉన్న అధికార పార్టీ అదే ఊపుతో రాష్ట్రంలో అన్ని పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సిద్ధమవుతోంది. విద్యార్థులకు పరీక్షల సీజన్ మొదలయ్యేలోపే అంటే ఫిబ్రవరి రెండో వారం నాటికి ఈ ఎన్నికలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. జనవరి మూడోవారం నాటికి అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు సూచించినట్లు తెలుస్తోంది. దాంతో కమిషన్ అధికారులు ఇప్పటికే సంబంధించి ఏర్పాట్లు మొదలుపెట్టారు.జనవరి కల్లా ఓటరు జాబితాలు రాష్ట్రంలో 120 మున్సిపాలిటీలు, 9 కార్పొరేషన్లకు ఈ ఏడాది జనవరిలోనే గడువు ముగిసింది. అప్పటి నుంచి అవి ప్రత్యేక అధికారుల పాలనలో నడుస్తున్నాయి. జీహెచ్ఎంసీతోపాటు ఖమ్మం, వరంగల్ కార్పొరేషన్ల గడువు వచ్చే ఏడాది ఫిబ్రవరితో ముగియనుంది. అయితే హైదరాబాద్ అభివ ృద్ధిపై ప్రత్యేక ద ృష్టిపెట్టిన ప్రభుత్వం ఓఆర్ఆర్ పరిధిలోని 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. దాంతోపాటు కొత్తగా కొన్ని నగర పంచాయతీలను మున్సిపాలిటీలుగా, కొన్ని మున్సిపాలిటీలను కార్పొరేషన్లుగా మార్చింది. ప్రస్తుతం రాష్ట్రంలో జీహెచ్ఎంసీతో కలిపి 8 కార్పొరేషన్లు, 125 మున్సిపాలిటీలు ఉన్నాయి. ఫిబ్రవరితో గడువు ముగిసిపోనున్న జీహెచ్ఎంసీతో కలిపి మిగతా పట్టణ స్థానిక సంస్థలు అన్నింటికీ ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని, అది కూడా విద్యార్థుల పరీక్షల సీజన్ మొదలయ్యేలోగానే ముగించాలనేది ప్రభుత్వ ఆలోచన. ఖమ్మం, వరంగల్ కార్పొరేషన్లు, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లోని రెండు మున్సిపాలిటీల పాలకవర్గాలకు ఏప్రిల్ వరకు గడువు ఉండడంతో వాటిని మినహాయించనున్నారు. ఫిబ్రవరిలో ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ మున్సిపాల్టీల్లో ఓటరు జాబితా సిద్ధం చేసే పని త్వరలోనే మొదలుపెట్టనుంది. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా సిద్ధంగా ఉండేందుకు జనవరి రెండోవారం కల్లా ఓటర్ల జాబితా తయారీకి సన్నాహాలు చేస్తోంది.

**రూ.2,780 కోట్లతో అభివ ృద్ధి పనులు**

ఈ ఎన్నికలను ద ృష్టిలో ఉంచుకొని పట్టణ స్థానిక సంస్థల్లో అభివ ృద్ధిని పరుగులు పెట్టించేందుకు అక్టోబరులో ప్రభుత్వం రూ.2,780 కోట్లు విడుదల చేసింది. జీహెచ్ఎంసీ మినహా మిగతా అన్ని పట్టణస్థానిక సంస్థలకు విడుదలైన ఈ నిధుల ద్వారా 2,432 పనులు చేపట్టనున్నారు. ఇవేకాకుండా కొత్తగా ఏర్పడ్డ మున్సిపాలిటీకి రూ.15 కోట్లు, శివార్లలోని గ్రామ పంచాయతీలను విలీనం చేసుకున్న మున్సిపాలిటీలకు రూ.20 కోట్లు, కొత్తగా ఏర్పడిన కార్పొరేషన్లకు రూ.30 కోట్ల చొప్పున అదనంగా మంజూరు చేశారు. కేంద్ర పథకాల ద్వారా రావాల్సిన రాష్ట్ర వాటా నిధులు రప్పించేందుకు కూడా అధికారులు క ృషి చేస్తున్నారు. ఒకేసారి పెద్దఎత్తున నిధులు మంజూరు కావడంతో రాష్ట్రంలోని పట్టణస్థానిక సంస్థల్లో అభివ ృద్ధి పనులు వేగం పుంజుకున్నాయి. జనవరి చివరి నాటికి ఈ పనులన్నీ కొలిక్కి తేవాలని అధికారులు భావిస్తున్నారు.

# దున్నినోడికి ఒక్కటి.. దక్కినోడికి మరొకటా?

- అక్రిడేషన్ల 'సాగు'లో కలం రైతుల ఆవేదన!

**తెలుగు వెలుగు హైదరాబాదు ప్రతినిధి డిసెంబర్ 27,2025**

భూమిని నమ్ముకున్న రైతు.. విత్తనం నాటిన దగ్గరి నుంచి పంట చేతికొచ్చేదాకా దాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటాడు. ఎండనకా వాననకా కష్టపడి పంట పండిస్తాడు. తీరా పంట చేతికొచ్చాక.. ప్రభుత్వం "నువ్వు రైతువు కాదు, కూలీవి మాత్రమే" అంటే ఆ అన్నదాత గుండె ఎంతలా రగిలిపోతుంది? సరిగ్గా ఇప్పుడు తెలంగాణ మీడియా అకాడమీ తీరు చూస్తుంటే.. అక్షర సేద్యం చేసే జర్నలిస్టుల పరిస్థితి కూడా అచ్చం అలాగే తయారైంది. వార్తను సేకరించి, దాని వెనుక ఉన్న వాస్తవాలను తవ్వి తీసి, విశ్లేషణ అనే ఎరువు వేసి, అక్షర రూపంలో పండించే జర్నలిస్టు.. నిజమైన అక్షర రైతు. కానీ, అక్రిడేషన్ల పంపిణీలో జరుగుతున్న తంతు చూస్తుంటే.. కష్టపడి సాగు చేసినోడిని కాదని, కేవలం పంటను బజారుకు చేర్చేవారికే గుర్తింపు దక్కుతున్నట్లుంది.

సాగు చేసినోడికి 'పట్టా' ఉండదా?

సాధారణంగా జనరల్ రిపోర్టర్ స్పాట్ న్యూస్ (తాజా వార్త) రాస్తే.. ఫీచర్/డెస్క్ రిపోర్టర్లు ఆ వార్త వెనుక ఉన్న కథనాన్ని అధ్యయనం చేసి, సామాన్యుడికి అర్థమయ్యేలా విడమరిచి రాస్తాడు. అంటే.. భూమిని సిద్ధం చేయడం, విత్తడం, నీరు పెట్టడం, కలుపు తీయడం, పంట కోయడం.. ఇలా సాగులో ప్రతి దశలోనూ ఉండేది ఫీచర్/డెస్క్ రిపోర్టర్రే. ఫీచర్/డెస్క్ జర్నలిస్టులు స్వయంగా వెళ్లి వార్తను సేకరించాలి, రాయాలి, ఎడిట్ చేసుకోవాలి. సమావేశాలకు వెళ్లాలి. అంటే క్షేత్రస్థాయిలో దుక్కి దున్నేది అతడే కదా? మరి పంట పండించిన ఈ అక్షర రైతుకు 'అక్రిడేషన్' అనే పట్టాదారు పాసుపుస్తకం ఇవ్వడానికి ఎందుకింత ఆపసోపాలు? కేవలం స్పాట్ న్యూస్ రాసే వారికే గుర్తింపు ఇస్తారా? క్షేత్రస్థాయిలో కష్టపడేవాడిని 'మీడియా కార్డు' అంటూ వేరు చేస్తారా? ఒక రైతుకు రెండు పాసుపుస్తకాలు ఉండవు కదా.. మరి ఒకే పని చేసే జర్నలిస్టుకు రెండు రకాల కార్డులెందుకు?

చజర్నలిస్టులేమీ గొర్రెలు కాదు సారు..

రైతు బంధు ఇచ్చినట్లు.. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు గౌరవంగా అక్రిడేషన్ కార్డు ఇవ్వాల్సింది పోయి.. "నీకు పది.. నీకు ఇరవై" అంటూ అక్రిడేషన్లను తూకం వేయడం ఏం పద్ధతి? జర్నలిస్టులంటే గొర్రెలో, బర్రెలో కాదు సారు, తలల లెక్కన కోటాలు విధిస్తూ పంపకాలు జరపడానికి! ఇది మీ ఇంట్లో నుంచి ఇస్తున్న బిచ్చం కాదు.. కష్టజీవుల హక్కు.

సత్యం - సమాజం - సేవే మా జర్నలిస్టుల లక్ష్యం!

మాకేం కోట్లు కుమ్మరించక్కర్లేదు...

రైతుకు పంట నష్టపోతే పరిహారం, పెట్టుబడి సాయం ఎలాగో.. జర్నలిస్టుకు ఈ కార్డు కూడా ఓ చిన్న భరోసా మాత్రమే. పాత్రికేయులేమీ కోట్లు సంపాదించి, ప్రభుత్వ ఖజానాను లూటీ చేయడం లేదు. సర్కారు సొమ్మును ఎత్తుకుపోవడం లేదు. బతుకుబండి లాగలేక, వేరే పని చేతకాక, ఉన్నదాంట్లో సర్దుకుపోయే బతుకులు వారివి. ఒంట్లో బాగుండకపోతే ప్రభుత్వ ఆసుపత్రిలో కాస్త వైద్యం, బస్సులో వెళ్లేటప్పుడు కాస్త రాయితీ.. ఇంతకు మించి జర్నలిస్టులు ఆశించేదేముంది? మహిళలకు ఫ్రీ బస్సు, ఉద్యోగులకు ఉచిత వైద్యం ఇస్తున్న సర్కారుకు.. జర్నలిస్టులకు కార్డులిస్తే వచ్చే నష్టమేమిటి?

**కంచెలు వేసి విభజించకండి సారూ...**

జర్నలిస్టులు సమాజంలో జరిగే సమస్యలను వెలుగులోకి తెచ్చేవాళ్లే కానీ, సమస్యలను స ృష్టించేవాళ్లు కాదు. మాకు కార్డులిస్తే భూమి బద్దలవ్వదు. దయచేసి అక్రిడేషన్ అని, మీడియా కార్డు అని జర్నలిస్టుల మధ్య విభజన రేఖలు గీయకండి. పొలం గట్ల పంచాయితీలు పెట్టినట్లు.. పాత్రికేయుల మధ్య చిచ్చు పెట్టకండి. దుక్కి దున్నినోడికి, నారు పోసినోడికి, కోత కోసినోడికి.. ఇలా అక్షర సేద్యం చేసే ప్రతి ఒక్కరికీ 'అక్రిడేషన్' అనే ఒకే గుర్తింపు ఇవ్వండి. అంతేకానీ, సాగు చేసినోడిని పక్కనపెట్టి, వింత చోద్యం చూడకండి సారూ.. మమ్మల్ని గుర్తించి అందరికీ కార్డులు ఇవ్వండి.

తెలుగు వెలుగు ఎడిటర్ ఆడెపు లక్ష్మీనారాయణ

# వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ నుంచి ఉనికిచెర్ల రహదారిలో తరచూ ప్రమాదాలపై నివారణ చర్యలు.

- వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు.

**హనుమకొండ డిసెంబర్ 27 తెలుగు వెలుగు .**

వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే, నాగరాజు తెలిపారు. హన్మకొండ వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ నుంచి ఉనికిచెర్ల వరకు ఉన్న రహదారిలో వరుసగా జరుగుతున్న ప్రమాదాల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో, నేడు నగర మేయర్ గుండు సుధారాణి , జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ , సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే నాగరాజు రహదారిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ,రోడ్డు ఇంజనీరింగ్ లోపాల వల్ల అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు.



ప్రమాదాలకు కారణమైన బ్లాక్ స్పాట్‌లను గుర్తించి, శాశ్వత పరిష్కార దిశగా చర్యలు చేపడతామని చెప్పారు. పోలీసు అధికారిగా తన అనుభవాన్ని ఉపయోగించి మున్సిపల్, ఆర్ అండ్ బి, పోలీసు శాఖల అధికారులతో కలిసి సమస్యలను సమీక్షించి అవసరమైన సూచనలు చేశామని పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాలు జరగకుండా అన్ని శాఖల సమన్వయంతో తగిన చర్యలు తీసుకుంటామని, వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ అధికారులకు సహకరించాలని ఎమ్మెల్యే నాగరాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రేపు జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో సమయం దొరికినప్పుడు ఖచ్చితంగా రోడ్డు ప్రమాదాల గురించి సీఎం ద ృష్టికి తీసుకువెళ్లి సమస్యలు శాశ్వతంగా పరిష్కార దిశగా క ృషి చేస్తాను అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, ఆర్ అండ్ శాఖ అధికారులు, అధికారులు నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 'క్షమాపణలు చెప్పిన నటుడు శివాజీ

హైదరాబాద్ డిసెంబర్ 27 తెలుగు వెలుగు

దండోరా' సినిమా ప్రమోషన్ సందరరేగా నటుడు శివాజీ నటీమణులపై చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో మహిళా కమిషన్ ఆయనను విచారణకు పిలిపించింది.

దీనిని అనుసరించి, నటుడు శివాజీ ఈ రోజు ఉదయం 11.00 గంటలకు కమిషన్ ఎదుట హాజరయ్యారు. విచారణ సందరరేగా ఆయన తన వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పారు మరియు తన తప్పును అంగీకరించారు. ఈ సందరరేగా మహిళా కమీషన్ ఛైర్పర్సన్, నేరెళ్ళ శారద అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేక పోయారు వ్యాఖ్యలను పూర్తిగా వెనక్కి తీసుకుంటున్నట్లు తెలియ జేశారు మరియు ఇక మీదట మహిళల గురించి మాట్లాడేటపుడు మరియు ప్రవర్తించేటపుడు మర్యాద పూర్వకంగా నడుచుకుంటానని అదే విధంగా సినిమాలలో తనకి అవకాశం ఉన్న మేరకి మహిళా కమీషన్ సూచన మేరకు మార్పులు చేర్పులు చేసుకుంటానని తెలియ జేశారు. మహిళల దుస్తులే దాడులకు కారణమని చెబితే, చిన్నారులు మరియు వ ృద్ధ మహిళలపై



జరుగుతున్న వేధింపులకు ఏ కారణం చెప్పగలమని ప్రశ్నించారు? నటీమణులు చీర లో హాజరైన సందరాల్లో కూడా ఎందుకు ఇబ్బందులకు గురి అయ్యారు? మీరు చేసిన వ్యాఖ్యలనీ ఖండించినఅందుకు ఎంతో మంది సినీ పరిశ్రమలో పని చేస్తున్న మహిళలు వేధింపులకు గురి అవుతున్నారు. మరి అటువంటి సందరాల్లో కాస్టింగ్ కౌచ్ గురించి స్పందించవలసిన బాధ్యత మీకు లేదా? హక్కులని బాధ్యతలను సమ ద ృష్టిలో చూడగలగినపుదే సమాజం లోని మహిళలు గౌరవంగా వ్యక్తిగత స్వేఛతో జీవించగలుగుతారు. ఏ ఒక్కరు ఇతరులను వారి అజమాయిషీ లో ఉంచడానికి అనుచిత వ్యాఖ్యలు చెయ్యరాదు అని తెలియజేయడం జరిగింది.

ఈ మధ్యే ఒక ఈవెంట్ కి హాజరైన నటీమణులకి రక్షణ ఇవ్వవలసిన దానికి బదులుగా వారి దుస్తుల గురించి మాట్లాడుతూ వేదిస్తున్నారు కానీ ఈవెంట్ను ఆర్గనైజ్ చేసిన వారిని బాధ్యులని చేయడం లేదు. ఇలాంటి వ్యాఖ్యలు సమాజానికి, ముఖ్యంగా మహిళల గౌరవానికి హానికరమని స్పష్టం చేశారు.అదేవిధంగా, మీకు మహిళల పట్ల సమాజం పట్ల బాధ్యత ఉంటే సినిమా నిర్మాతలు మరియు దర్శకులు సినిమాల్లో నటీమణుల పాత్రలు, దుస్తుల విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని చెప్పండి అలాగే, సినిమా ప్రమోషన్ కార్యక్రమాల నిర్వాహకులు నటీమణుల భద్రతలో తగిన చర్యలు తీసుకోవాల్సినదిగా సూచనలు చేయడం జరిగింది. తెలంగాణ మహిళా కమిషన్ మన సంస్క ృతి%--%సంప్రదాయాలను పరిరక్షిస్తూ, మహిళల గౌరవం మరియు హక్కులను కాపాడటానికి కట్టుబడి ఉంది.

సెక్రెటరీ
తెలంగాణ రాష్ట్ర మహిళా కమీషన్

# భారతదేశానికి మరో స్వాతంత్ర పోరాటాన్ని కమ్యూనిస్టులు నడపాలి

- **పోటు రంగారావు**
- **సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి**

హైదరాబాద్ డిసెంబర్ 27 తెలుగు వెలుగు

అనేకమంది కమ్యూనిస్టు యోధులు ఆత్మ బలిదానాలతో భారతదేశానికి స్వాతంత్రం సాధ్యమైందని కాంగ్రెస్ పార్టీలో అంతరాగేంగా ఉంటూనే కాంగ్రెస్ నిర?యాలను ప్రభావితం చేశారని సి.పి.ఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు సి.పి.ఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈరోజు "వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమం హ గుణపాఠాలుహ కర్తవ్యాలు" అనే అంశం మీద మధ్యాహ్నం రెండు గంటల నుంచి 6:30 దాకా రాష్ట్ర సదస్సు నిర్వహించింది. ఈ అంశానికి పార్టీ సెక్రటేరియట్ సభ్యులు కె రమ అధ్యక్షత వహించారు రంగారావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ బ్రిటిష్ వారు ఈ దేశాన్ని 200 సంవత్సరాలు పరిపాలించారని, దేశంలో సగభాగం ఏలుబడిలో ఉంచుకొని 563 సంస్థానాలను దేశంలోని జాగిర్దాలు, జమీందారులు, దేశ్ముఖలు స్వాధీనంలో ఉంచి దేశాన్ని పాలించారని తెలిపారు. దేశంలో కార్మికులు కర్షకులు తీవ్రమైన దోపిడీ పీడనలకు గురి అయ్యారని తెలిపారు దేశంలో అప్పుడప్పుడే ఉదవించిన పెట్టుబడిదారీ వర్గం ప్రతినిధిగా కాంగ్రెస్ పార్టీ 1885లో ఏర్పడిందని తెలిపారు. కమ్యూనిస్టుల ఒత్తిడి ఫలితంగా 1929లో సంపూర? స్వాతంత్ర డిమాండ్ చేశారన్నారు దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఆవిరవించిన గద్దర్ పార్టీ హిందుస్థాన్ సోషలిస్టు అసోసియేషన్ రీసెంట్ అండ్ వర్కర్స్ పార్టీ లాంటి



పార్టీలు ప్రజల తరఫున పోరాడి చరిత్ర పోరాడిన చరిత్ర ఉందన్నారు.కమ్యూనిస్టు పార్టీ దేశ విప్లవకారుల నిజమైన వారసత్వంగా అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీ మూడవ ఇంటర్నేషనల్ ఫలితంగా 1925 డిసెంబర్లో 26 27 28 తేదీల్లో కాన్పూర్ లో మహాసభలు జరుపుకొని ఏర్పడిందన్నారు ఆనాటి నుండి నేటి వరకు విప్లవ వారసత్వంలో కొనసాగిస్తూ వస్తున్న కమ్యూనిస్టు పార్టీ నేటి నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ప్రజా ప్రతిఘాతక తను ఎదిరిస్తూ పోరాడుతున్నదని తెలిపారు దేశ ప్రజలను బ్రిటిష్ వాడిని మించి నేటి పాలకులు క్రూర నిరంకుశ చట్టాలతో అణిచివేస్తున్నారని తెలిపారు విప్లవకారులను నిర్బంధాలతో ఉక్కిరిబిక్కి చేసేందుకు పూనుకుంటున్నారని అన్నారు ఇప్పటికి ప్రజలు మరో స్వాతంత్రం పై ఉద్యమించవలసిన అవసరం కమ్యూనిస్టులపై ఉందదని తెలిపారు ఇంకా ఈ సభలో బత్తిన శ్రీనివాసరావు గారు ప్రసంగిస్తూ ఈనాటికి దేశంలో ప్రగతి వ్యతిరేక శక్తుల ప్రాబల్యం బలపడిందన్నారు ప్రజా ఉద్యమం పెరిగి తిరుగుబాటుగా మారాలని తెలిపారు కమ్యూనిస్టులు ధైర్యంగా సాహసోపేతంగా ప్రజా పోరాటాన్ని నడపాల్సిన అవసరం గుర్తించాలని తెలిపారు. ఈ సదస్సులో పాల్గొన్న జి భార్గవ్ గారు మాట్లాడుతూ కమ్యూనిస్టులు ఆత్మవిమర్శ చేసుకోవలసిన అవసరం ఉందని తెలిపారు. వారు చేసిన త్యాగాలు అమోఘంగా ఉన్నాయని అన్నారు



తెగిపోయాయి అన్నారు వారిలో ఐక్యత చెడిందన్నారు. సిపిఐ, సిపిఎం సిపిఐ %ఎశ్రీ% గా వందలాది పార్టీలుగా చీలిపోవడం అవసరం లేదని తెలిపారు. ఈ సెమినార్ కి గోకినపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. సదస్సు ముగింపుగా కేంద్ర కమిటీ సభ్యులు కేజీ రామచంద్ర మాట్లాడుతూ ఒక విప్లవ పార్టీగా సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్మిక వర్గమును సంఘటిత పరిచి విప్లవ పార్టీని నిర్మించవలసిన అవసరం ఉందని తెలిపారు. దేశంలో సామ్రాజ్యవాదుల జోక్యం గుర్తు పెట్టుబడిదారుల దోపిడీ దేశంలోని కొంత మంది మరింత ధనవంతులుగా మెజారిటీ ప్రజలు చాలా చాలీచాలని బ్రతుకులు బ్రతుకుతున్నారన్నారు. వారిని ఐక్యం చేసి పోరాడాల్సిన కర్తవ్యం మాస్ లైన్ పార్టీపై ఉందన్నారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య గారు "ప్రతిఘటన పోరాటం ఆచరణ అనుభవం", అతివాద విధానాలు పర్యవసానాలు, పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సదస్సుకు ముందు ఆహ్వాన పలుకులు పార్టీ నాయకులు %వీ% హన్మేష్ ఆహ్వానం పలికారు. వివిధ అంశాలపై ఎం క ృష? వీ క ృష? వెంకటేశ్వరరావులు అధ్యక్షత వహించారు. సదస్సు ఆసక్తిగా సాగింది. ఈ సదస్సులో ఎస్ఎల్ పద్మ, కే సూర్యం, సదానందం, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు

**- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**- రూ. 45 కోట్లతో సమీక ృత మండల కార్యాలయ భవనానికి శంకుస్థాపన**

హైదరాబాద్ డిసెంబర్ 27 తెలుగు వెలుగు

రాష్ట్రంలోని అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలంగాణ్ రెవెన్యూ, గ ృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డు, తరుణీ హాట్ సమీపంలో రూ. 45 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఖమ్మం రూరల్ మండల సమీక ృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయ భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ.. ప్రజా పాలనను మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల విషయంలో గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా కేవలం అర్హతే ప్రాతిపదికగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటికే ఏదులాపురం మున్సిపాలిటీకి 530 ఇళ్లను మంజూరు చేశామని, రాబోయే ఏప్రిల్ నెల నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీని ఘనంగా ప్రారంభిస్తామని ఆయన ప్రకటించారు. ఇల్లు నిర్మించుకునే వారు పునాది దశ నుంచి స్లాబ్ వరకు పూర్తి చేసే ప్రతి అంచెలోనూ నేరుగా వారి ఖాతాల్లోకే నిధులు జమ చేస్తామని, ఇందులో



ఎక్కడా దళారుల ప్రమేయం ఉండదని భరోసా ఇచ్చారు. రాబోయే మూడేళ్ల కాలంలో సొంత స్థలం ఉండి ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఈ పథకం వర్తింపజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. పాలన సౌలభ్యం కోసం రూ. 45 కోట్లతో నిర్మిస్తున్న సమీక ృత భవనం గురించి మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుతం అక్కడక్కడా చెల్లాచెదురుగా ఉన్న సుమారు 19 ప్రభుత్వ కార్యాలయాలను ఒకే చోటికి తీసుకురావడం వల్ల సామాన్య ప్రజలకు వ్యయప్రయాసలు తప్పుతాయని పేర్కొన్నారు. ఈ భవన నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన కేవలం 8 నుండి 9 నెలల్లోనే పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలని అధికారులను ఆదేశించారు. ఏదులాపురం మున్సిపాలిటీ అభివ ృద్ధి కోసం ఇప్పటికే రూ. 221 కోట్లు కేటాయించామని రాబోయే రోజుల్లో ఈ ప్రాంతాన్ని రాష్ట్రంలోనే ఒక మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 129 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రభుత్వం ఇచ్చే ఈ సాయం ఒక గొప్ప వరమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మి నారాయణ, మద్దినేని బేబీ స్వర? కుమారి, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల అగాధంలోనూ అభివృద్ధి ఆగదు:

**మంత్రి పొంగులేటి**

**- డిప్యూటీ సీఎం భట్టితో కలిసి అనంతనగర్‌లో రూ. 2.25 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం.... మరో సబ్ స్టేషన్ కు శంకుస్థాపన**



హైదరాబాద్ డిసెంబర్ 27 తెలుగు వెలుగు

గత పాలకులు రాష్ట్రాన్ని రూ. 8.19 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టినా.. పేదవాడి సంక్షేమం కోసం ఇచ్చిన ప్రతి మాటను ఈ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంటుంది" అని తెలంగాణ రెవెన్యూ, గ ృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి నేలకొండపల్లి మండలంలో పర్యటించారు.

విద్యుత్ వెలుగులు.. కొత్త సబ్ స్టేషన్లు

కోనాయిగూడెం పంచాయతీ పరిధిలోని అనంత నగర్‌లో రూ. 2.25 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను మంత్రులు ప్రారంభించారు. అదే వేదికపై ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ గ్రామంలో రూ. 1.75 కోట్లతో నిర్మించనున్న మరో సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందరరేగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. విద్యుత్ రంగంలో మౌలిక వసతులు మెరుగుపరుస్తూ రైతులకు, గ ృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తామన్నారు.

ఏప్రిల్ లో రెండో విడత

సొంతింటి కల నెరవేర్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేపట్టామని మంత్రి గుర్తుచేశారు. "వచ్చే ఏప్రిల్ నెలలో ప్రతి నియోజకవర్గానికి రెండో విడత ఇళ్లను తప్పనిసరిగా మంజూరు చేస్తాం. మాట తప్పే ప్రసక్తే లేదు" అని ఆయన భరోసా ఇచ్చారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 75% సర్పంచులు ఈ ప్రభుత్వానికి మద్దతు తెలపడం తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు.

నిరంతరాయంగా ?సంక్షేమ పథకాలు

మహాలక్ష్మి కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలు నిరంతరాయంగా అందుతాయని మంత్రి వివరించారు. విద్యార్థుల పట్ల మమకారంతో కాస్మెటిక్ ఛార్జీలను 200%, డైట్ ఛార్జీలను 40% పెంచినట్లు తెలిపారు. అనంతరం 55 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అజయ్ తండాలో రూ. 20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాయల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మి నారాయణ, మద్దినేని బేబీ స్వర? కుమారి, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## నేడు గాంధీ చిత్ర పటాలతో గ్రామ గ్రామాన నిరసన కార్యక్రమాలు..

**ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి గాంధీ పేరును తొలగించినందుకు నిరసన**

**టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్**

**జాతీయ ఉపాధి హామీ పథకంలో మహాత్మాగాంధీ పేరును తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రను గ్రామీణ ప్రజలకు తెలియజేయాలని ఏఐసీసీ పిలుపు.**

**ఏఐసీసీ పిలుపు మేరకు ఇప్పటికే జిల్లా కేంద్రాలలో మహాత్మా గాంధీ చిత్ర పటాలతో నిరసన కార్యక్రమాలు చేపట్టిన కాంగ్రెస్ శ్రేణులు**

**టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**

హైదరాబాద్ డిసెంబర్ 27 తెలుగు వెలుగు

ఎన్నో ఉద్యమాల ఫలితంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఉపాధి హామీ పథకాన్ని నీరు గార్చేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు ఉపాధి హామీ పథకం అమలు బాధ్యతల నుంచి కేంద్రం పక్కకు జరగాలని కుట్ర చేస్తుంద ని పేదలకు, గ్రామీణ ప్రాంత కూలీలకు ఎంతో భరోసాగా ఉన్న ఈ పథకాన్ని నీరు గార్చాలని బీజేపీ కుట్ర చేస్తుంద ని అందుకు నిరసనగా జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిరావే దినోత్సవం నాడు 28న రాష్ట్ర వ్యాప్తంగా గాంధీ విగ్రహాల వద్ద, గాంధీ చిత్రపటాలను పట్టుకొని నిరసన తెలియ జేయాల ని అన్నారు

ఈ సందరరేగా కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి, పనికి ఇచ్చే గౌరవాన్ని ప్రజలకు వివరంగా తెలియజేయాల న్నారు

లి28న జరగబోయే నిరసన కార్యక్రమాలను పెద్దఎత్తున విజయవంతం అయ్యేలా ప్రతి కార్యకర్త, నాయకులు క ృషి చేయాలన్నారు

# హుజూరాబాద్‌లో కాంగ్రెస్ హవా.. గ్రామ స్థాయిలో ప్రజాతీర్పు స్పష్టం

- నియోజకవర్గానికి గరిష్ట నిధులు కేటాయించాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరిన
- హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్

**తెలుగు వెలుగు ప్రతినిధి హుజూరాబాద్ డిసెంబర్ 27**
హుజూరాబాద్ నియోజకవర్గ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని ఆధిక్యతను సాధిస్తూ గ్రామ స్థాయిలో ప్రజల సంపూర్ణ మద్దతును గెలుచుకుందని హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ స్పష్టంగా పేర్కొన్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను వెనక్కి నెట్టి కాంగ్రెస్ పార్టీ అత్యధిక సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకోవడం ఇందుకు నిదర్శనమని ఆయన తెలిపారు.







కరీంనగర్‌లో నిర్వహించిన నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ సర్పంచుల సన్మాన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వొడితల ప్రణవ్ మాట్లాడుతూ, ఈ విజయం కేవలం ఎన్నికల ఫలితం మాత్రమే కాదని, గ్రామీణ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన విశ్వాసానికి అద్దం పడుతున్న ప్రజాతీర్పు అని అన్నారు.
బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల ప్రచారాన్నే తిప్పికొట్టిన కాంగ్రెస్ కేంద్ర మంత్రి బండి సంజయ్, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రత్యక్షంగా మద్దతునిచ్చిన బీజేపీ అభ్యర్థులు పోటీ చేసిన గ్రామాల్లోనూ, అలాగే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి స్వయంగా ప్రచారం చేసిన గ్రామాల్లోనూ కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిందని వొడితల ప్రణవ్ గుర్తు చేశారు. ఇది కాంగ్రెస్ పార్టీకి గ్రామీణ ప్రజల మధ్య ఉన్న బలమైన అనుబంధాన్ని, ప్రజల సమస్యలపై పార్టీ నిలకడైన పోరాటాన్ని స్పష్టంగా చాటుతోందన్నారు.
గ్రామాలే రాజకీయ దిశను నిర్ణయిస్తున్నాయి ఇప్పటి రాజకీయాల్లో పట్టణాలు కాదు, గ్రామాలే రాష్ట్ర రాజకీయ భవితవ్యాన్ని నిర్ణయిస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. రైతులు, కూలీలు, మహిళలు, యువతఅందరి సమస్యలను అర్థం చేసుకుని పోరాడుతున్న పార్టీగా కాంగ్రెస్ ప్రజలకు దగ్గరైందని తెలిపారు. అందుకే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఇంతటి మెజారిటీతో మద్దతిచ్చారని అన్నారు. అభివృద్ధికి అడ్డుగా నిలిచిన గత పాలనలపై విమర్శగత ప్రభుత్వాల పాలనలో హుజూరాబాద్ నియోజకవర్గం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని, అభివృద్ధి పేరుతో హామీలే తప్ప కార్యాచరణ లేదని వొడితల ప్రణవ్ విమర్శించారు. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు వంటి మౌలిక వసతులు నిర్లక్ష్యానికి గురయ్యాయని తెలిపారు.
గరిష్ట నిధులు కేటాయించి అభివృద్ధి పరుగులు పెట్టాలి ప్రజలు ఇచ్చిన ఈ తీర్పును గౌరవిస్తూ, హుజూరాబాద్ నియోజకవర్గానికి గరిష్టంగా నిధులు కేటాయించి అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ను వొడితల ప్రణవ్ బహిరంగంగా కోరారు. ప్రత్యేకంగా ప్రతి గ్రామానికి తాగునీరు, పక్కా రోడ్లు, మురుగు కాలువలు, పాఠశాలల మౌలిక వసతులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల బలోపేతం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు.
సర్పంచులతో కలిసి అభివృద్ధి ప్రణాళిక కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికైన సర్పంచులతో సమన్వయం చేసుకుంటూ ప్రతి గ్రామానికి ప్రత్యేక అభివృద్ధి ప్రణాళిక రూపొందిస్తామని ఆయన ప్రకటించారు. ప్రజల సమస్యలను నేరుగా ప్రభుత్వానికి తీసుకెళ్లి పరిష్కారం సాధించడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పాలన అంటే సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు గ్రామ స్థాయికి చేరుతున్నాయని, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చే విధంగా పాలన సాగుతోందని వొడితల ప్రణవ్ అన్నారు. ఈ సర్పంచ్ ఎన్నికల ఫలితాలు రాబోయే ఎన్నికలకు కూడా దిశానిర్దేశం చేస్తున్నాయని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో కాంగ్రెస్ విజయయాత్ర హుజూరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయయాత్ర కొనసాగుతుందని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసే నాయకత్వం తమ వద్ద ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఐక్యంగా పనిచేస్తే నియోజకవర్గం అభివృద్ధిలో తెలంగాణలోనే ముందుండేలా చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు ఘన ఏర్పాట్లు

- ప్రముఖ రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులకు మర్యాదపూర్వక ఆహ్వానంచిన
- దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు

**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట డిసెంబర్ 27**
కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలో అపర భద్రాద్రిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్న ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి మహోత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఆలయ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేపడుతోంది. ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు తరలివచ్చే ఈ మహోత్సవాన్ని ఈసారి మరింత ఘనంగా నిర్వహించాలనే సంకల్పంతో దేవస్థాన పాలక మండలి ముందుకు సాగుతోంది.
ఈ నేపథ్యంలో దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు ప్రత్యేకంగా జిల్లా స్థాయి రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంస్థల చైర్మన్లు, నాయకులను వ్యక్తిగతంగా కలుసుకుని మర్యాదపూర్వకంగా ఆహ్వానాలు పలికారు. ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదిన ప్రాముఖ్యతను వివరిస్తూ, ఆలయంలో నిర్వహించే ప్రత్యేక పూజలు, కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు ఆశీర్వాదం అందించాలని కోరారు.
ఈ ఆహ్వాన కార్యక్రమంలో భాగంగా మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ, హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ తదితర కాంగ్రెస్ పార్టీ ప్రముఖులను ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు కలుసుకుని ఘనంగా ఆహ్వానించారు.







జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆహ్వానాన్ని ఒక ఆచారబద్ధమైన, ఆధ్యాత్మిక వాతావరణంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయా నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించి, ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఆహ్వాన పత్రికలను, అలాగే లిశ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం జ్ఞాపిక (మెమెంటో)లిను బహుకరించారు. అదేవిధంగా తిరుపతి తిరుమల దేవస్థానం ప్రసాదంగా లడ్డును అందజేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.
ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు మాట్లాడుతూ, ముక్కోటి వైకుంఠ ఏకాదశి హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన పర్వదినమని, స్వామివారి దర్శనం చేసుకుంటే వైకుంఠ ప్రాప్తి లభిస్తుందనే నమ్మకం ఉందని తెలిపారు. ఇల్లందకుంటలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం రాష్ట్రవ్యాప్తంగా భక్తుల విశేష ఆదరణ పొందిందని, ప్రతి సంవత్సరం ముక్కోటి ఏకాదశి రోజున వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారని అన్నారు.
ఈ ఏడాది భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తూ, ప్రత్యేక వైకుంఠ ద్వార దర్శనం, ఉదయకాల అభిషేకాలు, అలంకార సేవలు, వేదపారాయణ, హరికథలు, భజన కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమం వంటి అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, క్యూలైన్లు, భద్రత వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు వెల్లడించారు.
ఈ మహోత్సవానికి ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, వివిధ సంఘాల నాయకులు హాజరై భక్తులతో కలిసి స్వామివారి కృప పొందాలని కోరారు. ముక్కోటి వైకుంఠ ఏకాదశి కార్యక్రమాలను ఆధ్యాత్మిక ఉత్సవంగా మాత్రమే కాకుండా సామాజిక సమైక్యతకు ప్రతీకగా నిర్వహించాలనే లక్ష్యంతో ఆలయ కమిటీ ముందుకు సాగుతోందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు గోడిషాల పరమేష్, ఎడ్ల కిషన్ రెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వీరంతా మాట్లాడుతూ, ముక్కోటి వైకుంఠ ఏకాదశి వేడుకలను చరిత్రలో నిలిచిపోయే విధంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులందరూ సమిష్టిగా కృషి చేస్తున్నారని, భక్తుల సహకారం కూడా అవసరమని పేర్కొన్నారు.
మొత్తంగా, ఇల్లందకుంట మండలంలోని అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిర్వహించనున్న ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు ఆధ్యాత్మిక వైభవంతో, ప్రజాప్రతినిధుల సమక్షంలో, వేలాది భక్తుల నడుమ ఘనంగా జరగనున్నాయనే నమ్మకాన్ని ఈ ఆహ్వాన కార్యక్రమం మరింత బలపరిచింది.

# ముదిరాజ్ సర్పంచుల సన్మాన పోస్టర్ ఆవిష్కరణ

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 27**
తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కోఆపరేటివ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 30న రవీంద్రభారతిలో జరగనున్న ముదిరాజ్ సర్పంచుల సన్మాన కార్యక్రమం పోస్టర్ను కరీంనగర్ జిల్లా కేంద్రంలో



ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు సిద్ధి సంపత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంద నగేష్ ముదిరాజ్ హాజరవయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికైన ముదిరాజ్ సర్పంచులను గౌరవప్రదంగా సన్మానించడం ద్వారా సమాజంలో రాజకీయ చైతన్యాన్ని మరింత బలాపేతం చేయడం ఈ కార్యక్రమం ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ బోయిన శ్రీనివాస్. ఉపాధ్యక్షులు పిట్టల మధు. మల్లేశం. రమేష్. గౌరవ అధ్యక్షులు లాల మురళి. సైదాపూర్ మండల అధ్యక్షుడు నెల్లి శ్రీనివాస్, సైదాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి సతీష్ ,నగర అధ్యక్షులు ఫుల్ ఇంటి కర్ణాకర్, నగర ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చిక్కుడు రాజన్న. జనరల్ సెక్రటరీ నిమ్మల కిషన్ . కో చైర్మన్ భాష వేణి భాను ప్రకాష్. వైస్ చైర్మన్. గూడెల్లి రాజకుమార్. డైరెక్టర్ రంగరవేణి లక్ష్మణ్. తదితరులు పాల్గొన్నారు

# కరీంనగర్ శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాల అభివృద్ధికి లక్ష రూపాయలు విరాళం

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 27**
ఆచార్యులుగా పనిచేసిన స్వర్గం మల్లేశం తన 75వ వజ్రోత్సవ జన్మదినం సందర్భంగా శ్రీ సరస్వతీ శిశు మందిర్, కరీంనగర్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కొరకు లక్ష రూపాయల విరాళమును అందచేశారు. కరీంనగర్ పద్మశాలి హాస్టల్ కళ్యాణ మంటపం లో వైభవంగా జరిగిన



స్వర్గం మల్లేశం 75 వ జన్మ దినం సందర్భంగా స్వర్గం మల్లేశం శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కమిటీ సెక్రెటరీ కోల అన్నారెడ్డి కి లక్ష రూపాయల చెక్కును అందజే శారు. ఒక తరగతి గది నిర్మాణం అయ్యే ఖర్చును 7 లక్షల రూపాయల వరకు తాను ఇవ్వగలనని వాగ్దానం చేశారు. గతంలో 1973 సెప్టెంబర్ లో క్రమశిక్షణకు నిలయం అయిన శ్రీ సరస్వతీ శిశు మందిర్ , కరీంనగర్ పాఠశాలలో స్వర్గం మల్లేశం ఉపాధ్యాయునిగా చేరినారు. ఇట్టి కార్యక్రమంలో సరస్వతీ శిశు మందిర్ పూర్వ ఉపాధ్యాయులు ముకుందం, హనుమంత రావు, చిరంజీవ చారి, పరశురామ్ జీ, సబ్బని లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారని ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

# జాగృతిలోకి యువకుల చేరికలు

- గుంజపడుగు హరిప్రసాద్
- జిల్లా అధ్యక్షులు తెలంగాణ జాగృతి

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 27**
సైదాపూర్ మండల ఇంచార్జ్ జిల్లా యువజన విభాగం నాయకుడు హుస్నాబాద్ రాజకుమార్ ఆధ్వర్యంలో జిల్లా కార్యలయంలో ఎర్పాటు చేసిన కార్యక్రమంలో యువకులు జాగృతిలో చేరడం జరిగింది.
ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ హాజరై యువకులకు కండువా కప్పి జాగృతిలోకి ఆహ్వానించడం జరిగింది.
ఈ సందర్భంగా ఎర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావాలని రాజకీయంగా ఎదగాలని వారు అన్నారు. విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా మొట్టమొదటిగా స్పందించేది కవితనే అన్నారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను



ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేసింది కూడ కవితనీ ,విద్యార్థుల సమస్యల మీద, నిరుద్యోగుల ఇబ్బందులమీద వారి పక్షాన పోరాటం చేస్తున్నది కూడ కవిత అనీ , కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే యువకుల ఓట్లు కోసం అనేక హామీలు ఇచ్చింది కానీ ఇప్పటికీ రెండు సంవత్సరాలు గడిచిన వాటి గురించి అలోచన లేదనీ, ముఖ్యమంత్రికి మొదటి ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేస్తామని చెప్పి మరిచారనీ ,నిరుద్యోగ భృతి ఏమైంది అని నిరుద్యోగులు అడుగుతున్నారనీ ,యూత్ కమీషన్ ఏర్పాటు చేసి రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణం ఎప్పుడూ ఇస్తావో చెప్పు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో విద్యార్థిని, విద్యార్థులకు పోటీ పరీక్షలకు గాను తెలంగాణ స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తామని ఇంతవరకు వాటి ఊసే లేదనీ ,అదేవిధంగా ప్రతి విద్యార్థికి రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు ఇస్తామని చెప్పి నేటికీ గతిలేదనీ,విద్యార్థినులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లింపులయ లేక కాలేజ్ లు ముసుకునే పరిస్థితి వచ్చిందనీ, తెలంగాణను ఎడ్యుకేషనల్ హబ్ గా చేస్తామని చెప్పి ఇప్పుడు ఈ రాష్ట్రాన్ని నీ సోదరుల కోసం రియల్ ఎస్టేట్ హబ్ గా మార్చి,ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బాల బాలికలకు అందించే స్కాలర్షిప్ లేవనీ,విదేశీ విద్యకు అర్హులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఈబీసీ వర్గాలకు అందించే ఆర్థిక సహాయం ఇప్పుడు ముఖ్యమంత్రి కి గుర్తుకు రావడం లేదు కదా,ప్రతి మండల కేంద్రంలో జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్, ప్రతి జిల్లా కేంద్రంలో గ్రాడ్యుయేట్ కాలేజీ ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చి మరిచారని కానీ జాగృతి అధ్యక్షురాలు కవిత జనంబాట కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఉన్న అన్ని జిల్లాలకు వెళ్తు, ప్రతి చోట విద్యార్థులే ముందుకు వచ్చి కవిత కు తమ ఇబ్బందులు చెప్పుకుంటు,కచ్చితంగా కవిత నాయకత్వంలో తెలంగాణ జాగృతి విద్యార్థుల సమస్యల మీద రానున్న కాలంలో పోరాటం చేస్తుందని జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, జిల్లా సీనియర్ నాయకులు బుడిగె పర్శరం గౌడ్, రంగరవేణి లక్ష్మణ్, ఆదివాసి విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, గాలిపెల్లి రత్నాకర్ చారి తదితరులు పాల్గొన్నారు.

# 2026 బ్యాంక్ సెలవులు:

## - తెలుగు రాష్ట్రాల జాబితా ఇదే...

**తెలుగు వెలుగు ఢిల్లీ ప్రతినిధి డిసెంబర్ 27,2025**
మరికొన్ని రోజుల్లో పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టబోతున్నాం. ఈ నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకుల సెలవుల జాబితాను ప్రకటించింది. గణతంత్ర దినోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవం, గాంధీ జయంతి వంటి సెలవులతో పాటు, హోలీ, దసరా, దీపావళి వంటి పండగ రోజుల్లోనూ దేశవ్యాప్తంగా బ్యాంకులు తెరుచుకోవు. రెండు, నాలుగో శనివారాలతో పాటు, ఆదివారాలు ఎలానూ బ్యాంకులకు సెలవే. అయితే, ప్రాంతీయ పండగల నేపథ్యంలో ఈ సెలవుల జాబితాలో రాష్ట్రానికీ, రాష్ట్రానికీ మధ్య తేడాలుంటాయి. అందుకు తెలుగు రాష్ట్రాలూ మినహాయింపు కాదు. అలా ఏపీ, తెలంగాణలో 2026 బ్యాంకు సెలవుల జాబితా చూసేయండి..

జనవరి: మకర సంక్రాంతి (15), రిపబ్లిక్ డే (26) ఫిబ్రవరి: సెలవులు లేవు మార్చి: హోలీ (3), ఉగాది (19), రంజాన్ (ఏపీలో 20, తెలంగాణలో 21), శ్రీరామ నవమి (27) ఏప్రిల్: అకౌంట్స్ క్లోజింగ్ డే (1), గుడ్‌ఫ్రైడే (3), డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి (14) మే: మే డే (1), బక్రీద్ (27) జూన్: మొహర్రం (ఏపీలో 25, తెలంగాణలో 26) జులై: - సెలవులు లేవు ఆగస్టు: స్వాతంత్ర్య దినోత్సవం (15), మిలాద్ ఉన్-నబీ (ఏపీలో 25, తెలంగాణలో 26) సెప్టెంబర్: శ్రీక ృష? జన్మాష్టమి (4), వినాయక చవితి (14) అక్టోబర్: గాంధీ జయంతి (2), విజయ దశమి (20) నవంబర్: గురునానక్ జయంతి (24, ఏపీలో ఆ రోజు సెలవు లేదు). దీపావళి (8వ తేదీ- ఆదివారం) డిసెంబర్: క్రిస్మస్ (25)

# వాడుకాపురం చంద్రమౌళి అమరుడై నేటికి 16 సంవత్సరాలు.

ఒకానొక సందరరేలో నేను పేపర్లో చదివిన విషయము. చంద్రమౌళి అన్న చదువుకున్న స్కూల్లో.ఒకరోజు టీచరు పిల్లలను ఉద్దేశించిఈ విధంగా మాట్లాడినాడట. పిల్లలు మీరందరూ గొప్ప గొప్ప చదువులు చదువుకొని ఈ సమాజం కోసం పాటుపడాలనిఎందుకు మీకు ఆదర్శంవాడు కాపురం చంద్రమౌళి గారు అని.అతని లాగా మీరు ఎంతో ఎదిగిసమాజ సేవకు అంకితం కావాలనిపిల్లలను ఉద్దేశించి చెప్పినట్లుతెలిసినది.మరుసటి రోజునపోలీసు జీవుల్లో ఒక పోలీసు అధికారి వచ్చి ఆ యొక్క టీచర్ను పిలిపించి మీరు పిల్లలకువిప్లవ పాఠాలు నేర్పిస్తున్నట్టు మా ద ృష్టికి వచ్చినది.మొదటిసారి కాబట్టిక్షమించుతున్నాము.ఇలాంటి పరిణామాలు మళ్ళీ ఒకసారి జరుగుతేమిమ్ములను కటకటాల వెనుకకు ఉన్నట్టు తాము.అప్పుడు టీచర్ ఈ విధముగా బదులిచ్చినాడట.సార్ నాకు ఒక విషయం తెలియదు మీరు నాకు అర్థమయ్యే విధంగా చెప్పండి.మీరు మీ పాలన వ్యవస్థఅన్ని సౌమ్యంగానడిచినట్లు అయితే.ఊరు తీవ్రవాదులుగా మారరు.నీ పాలన కరెక్టు ఉన్నట్లు అయితేప్రజలకు ఇన్ని కష్టాలు ఎందుకు వస్తాయి.ప్రజలందరూ వాళ్ళ దగ్గరికి ఎందుకు వెళుతున్నారు.ఆ పైన మీరు ద ృష్టి సాలించండి.నాలాంటి బడిపంతులపైనమీరు ఎంత కోపం చేసినా ప్రయోజనం ఉండదు.మీరు అన్నట్లుగా చట్టం




చట్టం తన పని తాను చేస్తుంది.అదే జరగనివ్వండి నేను కోర్టులో తెలుసుకుంటాను.అని బదులు ఇవ్వడంతో వచ్చినటువంటి అధికారిఇక్కడి నుండి వెళ్లినట్టు.అప్పట్లో ఈ వార్త మీడియా పేపర్ వాళ్ళు.చక్కగా వివరణ ఇచ్చినారు.ఈరోజు ఆ విషయం గుర్తుకు రావడంతోమీ అందరితో షేర్ చేసుకోవాలనిపించింది.వర్కాపురం చంద్రమౌళి గారు.గొప్ప నాయకుడు.ప్రజల్లో తరగతి ముద్ర వేయించుకున్నాడు.అన్నగారికి జోహార్లు.

# మాడ్రన్ కబడ్డీలో కరీంనగర్ జిల్లా జట్టు అజేయ ప్రస్థానం

» రాష్ట్ర స్థాయి పోటీల్లో వరుస విజయాలతో చరిత్ర సృష్టించే దిశగా అడుగులు
» క్రీడాకారులకు అండగా, మార్గదర్శిగా జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావులిలి

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 27**

ఖమ్మం జిల్లా కామేపల్లి మండల కేంద్రంలో రాష్ట్రవ్యాప్తంగా క్రీడాభిమానుల దృష్టిని ఆకర్షిస్తూ సాగుతున్న రాష్ట్ర స్థాయి మాడ్రన్ కబడ్డీ పోటీలు రోజురోజుకీ ఉత్కంఠను పెంచుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి అత్యుత్తమ కబడ్డీ జట్లు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుతున్న వేళ, కరీంనగర్ జిల్లా మాడ్రన్ కబడ్డీ జట్టు మాత్రం ప్రత్యర్థులకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా అజేయంగా దూసుకుపోతోంది.

లీగ్ దశలో భాగంగా జరిగిన రెండవ రోజు మ్యాచ్‌ల్లో కరీంనగర్ జిల్లా జట్టు ప్రదర్శించిన ఆటతీరు కేవలం విజయం మాత్రమే కాకుండా, కబడ్డీ క్రీడలో వారి ఆధిపత్యాన్ని చాటే విధంగా ఉందని క్రీడా నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు.

సంగారెడ్డి జట్టుపై చరిత్రలో నిలిచే భారీ విజయం

రెండవ రోజు లీగ్ దశలో జరిగిన మొదటి మ్యాచ్‌లో



సంగారెడ్డి జిల్లా జట్టుతో తలపడిన కరీంనగర్ జిల్లా జట్టు మొదటి నిమిషం నుంచే దూకుడైన ఆటతీరుతో ప్రత్యర్థులను మట్టికరిపించింది.

మ్యాచ్ ప్రారంభంలోనే వరుస రైడ్లతో పాయింట్లు సాధించిన కరీంనగర్ జట్టు, డిఫెన్స్‌లోనూ అద్భుతమైన టాకిళ్లతో సంగారెడ్డి జట్టును పూర్తిగా నియంత్రించింది.

ఈ మ్యాచ్‌లో సంగారెడ్డి జిల్లా జట్టు కేవలం 22 పాయింట్లు మాత్రమే సాధించగలిగితే, కరీంనగర్ జిల్లా జట్టు ఏకంగా 70 పాయింట్లు సాధించి రికార్డు స్థాయి విజయాన్ని నమోదు చేసింది.

ఈ భారీ తేడాతో సాధించిన విజయం టోర్నీ చరిత్రలోనే ఒక ప్రత్యేక ఘట్టంగా నిలుస్తుందని క్రీడా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

వరంగల్ జట్టుపై పూర్తి ఆధిపత్యం %–% మరో ఘన విజయం

మొదటి మ్యాచ్‌లో వచ్చిన భారీ విజయం జట్టులో ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచింది. అదే జోరుతో రెండవ మ్యాచ్‌లో వరంగల్ జిల్లా జట్టుతో తలపడిన కరీంనగర్ జిల్లా జట్టు మరోసారి తన సత్తా చాటింది. వరంగల్ జిల్లా జట్టు గట్టిగా పోరాడేందుకు ప్రయత్నించినప్పటికీ, కరీంనగర్ ఆటగాళ్ల వేగం, సమన్వయం, వ్యూహాత్మక ఆటతీరు ముందు నిలవలేకపోయింది.

ఈ మ్యాచ్‌లో వరంగల్ జిల్లా జట్టు 26 పాయింట్లు మాత్రమే సాధించగా, కరీంనగర్ జిల్లా జట్టు 47 పాయింట్లతో స్పష్టమైన ఆధిక్యంతో విజయం సాధించింది.

ఆటగాళ్లలో అపూర్వ సమన్వయం %–% జట్టు ఆటే విజయానికి మూలం

ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ కరీంనగర్ జిల్లా జట్టు విజయంలో ప్రధాన పాత్ర పోషించింది ఆటగాళ్ల మధ్య ఉన్న అద్భుత సమన్వయం.

రైడర్లు వేగంగా పాయింట్లు సాధిస్తుండగా, డిఫెన్స్ విభాగం ప్రత్యర్థులను ఒక్క అడుగు ముందుకు కూడా వేయనివ్వకుండా కట్టడి చేసింది.

ప్రతి ఆటగాడు తన పాత్రను సమర్థంగా నిర్వర్తించడం వల్లే ఈ స్థాయి విజయాలు సాధ్యమయ్యాయని క్రీడా విశ్లేషకులు పేర్కొంటున్నారు.

జట్టు విజయాల వెనుక ఎర్రబెల్లి సంపత్ రావు నాయకత్వం

కరీంనగర్ జిల్లా జట్టు ఈ స్థాయిలో రాణించడానికి మాడ్రన్ కబడ్డీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు నాయకత్వం కీలకంగా మారింది.

పోటీలు ప్రారంభం నుంచే జట్టుతో పాటు ఉంటూ, ఆటగాళ్లకు మానసిక ధైర్యం ఇచ్చి, ప్రతి మ్యాచ్‌లో వారిని ఉత్తేజపరుస్తూ ముందుండి నడిపిస్తున్నారు.

మ్యాచ్‌లు అనంతరం సంపత్ రావు మాట్లాడుతూ, "ఈ విజయాలు ఒక్క రోజు కృషి ఫలితం కాదు. నెలల తరబడి ఆటగాళ్లు చేసిన కఠిన సాధన, క్రమశిక్షణ, జట్టు భావనే ఈ ఫలితాలకు కారణం. కరీంనగర్ జిల్లా నుంచి రాష్ట్రానికి, రాష్ట్రం నుంచి దేశానికి కబడ్డీ ప్రతిభను తీసుకెళ్లడమే మా లక్ష్యం" అని అన్నారు.

ఫౌండర్ కోటం రాంరెడ్డి ప్రశంసలు

కరీంనగర్ జిల్లా జట్టు ప్రదర్శించిన అద్భుత ఆటతీరును మాడ్రన్ కబడ్డీ ఫౌండర్ కోటం రాంరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో కరీంనగర్ జిల్లా జట్టు చూపుతున్న ప్రదర్శన మాడ్రన్ కబడ్డీ అభివృద్ధికి మంచి సంకేతమని, యువతలో క్రీడలపై ఆసక్తిని పెంచుతుందని ఆయన తెలిపారు.

జిల్లా క్రీడా అభివృద్ధిలో మాడ్రన్ కబడ్డీ పాత్ర

కరీంనగర్ జిల్లాలో మాడ్రన్ కబడ్డీ క్రీడ అభివృద్ధికి జిల్లా సంఘం చేస్తున్న కృషి ఫలితంగా నేడు ఈ స్థాయి విజయాలు సాధ్యమవుతున్నాయని క్రీడా వర్గాలు చెబుతున్నాయి.

గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన యువతను గుర్తించి, వారికి శిక్షణ ఇచ్చి, రాష్ట్ర స్థాయి పోటీలకు సిద్ధం చేయడం జిల్లా సంఘం ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది.

కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సంఘం నాయకులు

ఈ కార్యక్రమంలో

మాడ్రన్ కబడ్డీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,

జిల్లా కార్యదర్శి మావునూరి అంజయ్య,

ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి,

మాడ గౌతంరెడ్డి తదితరులు పాల్గొని జట్టును ప్రోత్సహించారు.

టోర్నీ ఫేవరెట్‌గా మారిన కరీంనగర్ జిల్లా జట్టు

వరుస ఘన విజయాలతో కరీంనగర్ జిల్లా జట్టు ఇప్పుడు రాష్ట్ర స్థాయి టోర్నీ ఫేవరెట్‌గా నిలిచింది.

రాబోయే లీగ్ మ్యాచ్‌లు, నాకౌట్ దశల్లో కూడా ఇదే ఆటతీరు కొనసాగితే ట్రోఫీని సొంతం చేసుకోవడం ఖాయమని క్రీడా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## రిపబ్లిక్ డే క్యాంపు ఎంపికైన ఎన్ సి సి కేడెట్ అభిరామ్.

**తెలుగు వెలుగు కరీంనగర్ రెడ్డి సంబర్ 27**



ఎలిగేడు మండలంలోని సుల్తానాపూర్ గ్రామానికి చెందిన అక్కినపల్లి నాగరాజు శివజ్యోతి ల కుమారుడు అక్కినపల్లి అభిరామ్ జనవరి 2026 న్యూఢిల్లీలో నిర్వహించనున్న ప్రతిష్టాత్మక రిపబ్లిక్ డే క్యాంపు (R.D.C) కి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమక్షంలో తమ క్రమశిక్షణ, ఐక్యత, దేశభక్తిని ప్రదర్శించనున్నారు. అభిరామ్ ఎంపిక ఆయన యొక్క అంకితభావం క్రమశిక్షణ , కఠిన శ్రమకు నిదర్శనమని పలువురు గ్రామస్తులు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు గ్రామస్తులు అభిరామ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఈనెల 29న బద్ది పోచమ్మ ఆలయంలో భక్తులకు నిరంతర దర్శనం

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**



మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం కావడంతో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నట్లు భావించి, ఈనెల 29న సోమవారం భక్తులకు నిరంతర దర్శనం 24 గంటలు కల్పిస్తున్నట్లు ఆలయ ఈవో ఎల్ రమాదేవి తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆమె తెలిపారు.

## దండేపల్లి ముద్దుబిడ్డ

– అమరుడు కామ్రేడ్ గడ్డం అశోక్ అలియాస్ పోతరాజు
– డిసెంబర్ 30న వర్ధంతి

**తెలుగు వెలుగు ఎల్కతుర్తి మండల ప్రతినిధి డిసెంబర్ 27, 2025**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామానికి చెందిన అమరుడు గడ్డం అశోక్ అలియాస్ పోతరాజు రాజ్యం చేసిన బూటకపు ఎన్కౌంటర్లో డిసెంబర్ 30న అమరుడైనాడు.

నవంబర్ 1 2000 సంవత్సరంలో ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో మంథని ముత్తారం ఎల్ జి ఎస్ దళాన్ని పోలీసులు చుట్టుముట్టి పోలీసులు ఏకపక్షంగా జరిపిన కాల్పుల్లో ఏడుగురు మహిళ కామ్రేడ్స్ అమరులైనారు, ఆ ఎన్కౌంటర్లో తీవ్ర గాయాల పాలై తప్పించుకున్న అశోక్ చికిత్స నిమిత్తం గోదావరిఖని వెళ్తే అక్కడ ఇచ్చిన ఒక ద్రోహి సమాచారంతో వల పన్ని పట్టుకొని చిత్రహింసల గురిచేసి ఈ రాజ్యం డిసెంబర్ 30న రానాపూర్ గ్రామ సమీపంలో బూటక ఎన్కౌంటర్ చేసింది.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామానికి చెందిన అమరుడు గడ్డం అశోక్ అలియాస్ పోతరాజు తన విద్యాభ్యాసాన్ని పదవ తరగతి వరకు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో కొనసాగింది, ఇంటర్ విద్యను హన్మకొండ ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ విద్యను ఆర్%డ% సైన్స్ కళాశాలలో కొనసాగించాడు. ప్రాథమిక విద్యార్థి దశలోనే గ్రామాలలో జరుగుతున్న అన్యాయాల అసమానతల అంటరానితనంపై మహిళలపై జరుగుతున్న ఆక ృత్యాలను భూస్వామ్య దోపిడీ దౌర్జన్యాలపై పోరాడాలని వారి దోపిడీకి అడ్డుకట్టు వేయాలని సమానత్వం తీసుకురావాలని ఆశయం ఉండేది.

తన కళాశాల విద్యాభ్యాసం చేస్తున్న క్రమంలో రాడికల్ స్టూడెంట్ యూనియన్ లో చేరి అనేక పోరాటాలు నిర్వహించాడు రాజ్యం పెట్టిన తీవ్రమైన నిర్బంధం కారణంగా అప్పటి పీపుల్స్ వార్ హుజరాబాద్ దళంలో పూర్తిస్థాయి సభ్యుడిగా 1996లో అజ్ఞాతంలోకి వెళ్ళిపోయాడు. అనతి కాలంలోనే హుస్నాబాద్ ఏరియా కమిటీ సభ్యుడిగా మంథని ముత్తారం ఎల్ జి ఎస్ కమాండర్ గా బాధ్యతలు నిర్వహించాడు.

అశోక్ అలియాస్ పోతరాజు ఆశయాలను కొనసాగిద్దామని డిసెంబర్ 30న దండేపల్లి గ్రామంలో జరిగే 25వ వర్ధంతికి బంధుమిత్రులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు ,విప్లవ మిత్రులు హాజరై జోహార్లు అర్పించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## అక్రెడిటేషన్ల జీవో 252ను సవరించండి

– ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమీషనర్ కు టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి

**తెలుగు వెలుగు హైదరాబాద్, డిసెంబర్ 27:**



తెలంగాణ ప్రభుత్వం మీడియా జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డుల జారీ కోసం విడుదల చేసిన జీవో 252 ను సవరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) విజ్ఞప్తి చేసింది. ఫెడరేషన్ ప్రతినిధి వర్గం శనివారం సమాచార భవన్ లో రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్. ప్రియాంకను కలసి 252 జీవో లో తీసుకు రావలసిన మార్పులను సూచించింది. ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య, కో- కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, బండి విజయకుమార్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడి బాపురావులతో పాటు నాయకులు రఘురాం, పద్మనాభరావు తదితరులు కమీషనర్ తో సుదీర్ఘ చర్చలు జరిపారు. అక్రిడిటేషన్ల జీవోకు తగిన సూచనలు చేస్తూ మార్పులు సూచించాల్సిందిగా ఫెడరేషన్ ప్రతినిధి వర్గానికి కమిషనర్ సూచించారు. డెస్క్ జర్నలిస్టులకు, రిపోర్టర్లకు వేర్వేరు రకాల కార్డులు జారీ చేయడం పట్ల ఫెడరేషన్ ప్రతినిధి వర్గం అభ్యంతరం వ్యక్తం చేసింది.అదే విధంగా వార, పక్షమాస దినపత్రికల అర్హతకు సంబంధించి జారీ చేసిన నిబంధనలో మార్పులు తీసుకురావాలని కోరారు. వార పత్రికలకు కనీసం 45 సంచికలు పక్షపత్రికలకు కనీసం 22 సంచికలు, మాసపత్రికలకు కనీసం 11 సంచికలు సమర్పించాలన్న నిబంధనను తొలగించాలని కోరారు. ఈ విధానం పెట్టుబడిదారులకు మాత్రమే ఉపయోగపడుతుందని, న్యాయమైన జర్నలిస్టులను తొలి దశలోనే వృత్తికి దూరం చేసేందుకు ఈ జీవో తోడ్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దినపత్రికలు ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా(పీఆర్ జీఐ) నుండి సర్టిఫికెట్ దాఖలు చేయాలనే నిబంధన చేర్చడం పట్ల అభ్యంతరం తెలిపారు. కేబుల్ చానళ్ళకు విధించిన కఠినమైన నిబంధనను సడలించాలని సూచించారు. జీవో 252 పాత్రికేయులపై సెన్సార్షిప్ విధించినట్లుగా ఉందని వారు పేర్కొన్నారు. జర్నలిస్టులకు విధించిన 30 సంవత్సరాల అనుభవ నిబంధనలను 15 సంవత్సరాలకు కుదించాలని కోరారు.

## బిఆర్ఎస్ వైపు చూస్తున్న రామగుండం ప్రజలు



– బిఆర్ఎస్ పార్టీ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ..
– బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి**

రామగుండం నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్ వైపు కెసిఆర్ ని ముఖ్యమంత్రిగా ఎప్పుడు చూద్దామా అని ఎదురుచూస్తున్నారు. రామగుండంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చేస్తున్న అరాచకపు పాలన చరమగీతం పాడేందుకు సన్నద్ధులై ఉన్నారని, రాష్ట్రంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా చేసేందుకు ఎదురుచూస్తున్నారని బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి పేర్కొన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో శనివారం జరిగిన కార్యక్రమంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను హరీష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా సమస్యలపై బలంగా పోరాడుతున్న బిఆర్ఎస్ పార్టీలోకి ఈ ప్రాంత (టిఆర్ఎస్.డి) కార్పొరేషన్ ప్రెసిడెంట్ నీలం బిక్షపతి తదితరులు వ్యాల్ల హరీష్ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ రామగుండంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రజలను మానసికంగా వేధిస్తూ షాపులు ఇండ్లు కూల్చివేస్తూ అరాచక పాలన సాగి స్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో తగిన మూల్యం అధికారులు చెల్లించుకుంటారని, ఇప్పటికే రామగుండం ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపు, రాష్ట్రంలో కేసీఆర్ ను ముఖ్యమంత్రిగా చూసేందుకు ఎదురుచూస్తున్నారని అన్నారు. రామగుండంలో ఎమ్మెల్యేను చిత్తుగా ఓడించేందుకు ప్రజలు నిర్ణయం తీసుకున్నారని, భవిష్యత్తులో ప్రజా సమస్యలపై మరింత ఉధృతంగా పోరాడేందుకు ప్రజలు సహకరించి కలిసి రావాలని కోరారు. ఇకనుండి రామగుండంలో ఎలాంటి ఆపద వచ్చిన ఏ చిన్న షెడ్డును అభివృద్ధి పేరిట కూల్చివేతకు అధికారులు నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు తీసుకువచ్చిన నోటీసు ఇవ్వకుండా ఇబ్బంది పరిస్తే ఎదురు తిరగాలని మీకు అండగా న్యాయపరంగా పోరాడేందుకు అండగా నిలుస్తానని హరీష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎక్కడ ఉన్న చిరు వ్యాపారులు సింగరేణి స్థలాల్లో నిర్ణయించుకున్నా ఇండ్లు దుకాణాలను తొలగించే అధికారం సింగరేణి కి, మున్సిపల్ అధికారులకు కూడా లేదని అన్నారు. కార్మికులు ఈ ప్రాంత అభివృద్ధి దృష్ట్యా భూమి పొరల్లోకి వెళ్ళు రక్తాన్ని చిందిస్తూ వెనుకాడకుండా దేశానికి వెలుగులు పంచుతున్నారని, ఈ ప్రాంత అభివృద్ధికి ఇక్కడి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేసేందుకు బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహీద్ పాషా, మాజీ కార్పొరేటర్లు ఎన్వి రమణారెడ్డి, బొబ్బిలి సతీష్, మెరుగు చంద్రమౌళి, మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్, మహిళ ఉద్యమకారిణి పర్ల స్వాతి, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొండ సురేష్, పోయిల రవి, మడిశెట్టి రవీందర్, అల్లి గణేష్, శ్రీ హరి, బొట్ల పోషం, నీలం భిక్షపతి, నడిపల్లి సాయి, ఎండీ.అతహరుద్దిన్, రహమాన్, గొర్రె నర్సింగ్, గొర్రె శంకర్, యువరాజ్ నేత, ఉదయ్, శ్రీనివాస్ రావు, బొడ్డుపల్లి రాజు, మోబిన్, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు గా మంగళపర్తి సర్పంచ్ సంధ్య రామకృషా?రావు

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 27**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మంగల్పర్తి గ్రామ సర్పంచ్ సంధ్య రామక ృషా?రావు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగిందని వారు తెలియజేశారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో సర్పంచ్ అభ్యర్థిగా గెలిచిన ఆయన టిఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలన లో చేసినటువంటి అభివ ృద్ధి పనులకు సరైన సమయాలలో బిల్లులు రాకపోవడంతో తాము ఎన్నో ఇబ్బందులకు గురయ్యమని తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనలోకి రావడంతో కాంగ్రెస్ పార్టీలో చేరి తాను అభివ ృద్ధి పనులను చేశామని గ్రామంలోని మంచి చెడులను విషయాలను తాను గ్రామ ప్రజలతో మమేకంగా ఉంటూ గ్రామ ప్రజల హ ృదయాలను దోచుకున్న మండలంలోని ఏకైక సర్పంచ్ గా తాను తమ గ్రామ ఓటర్లలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించు మాజీ సర్పంచ్ రామక ృషా?రావు గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని తెలుసుకొని వారి కి ఉన్నటువంటి సమస్యలను తన సొంత ఖర్చులతో గ్రామ



ప్రజల సహ ృదయాలతో తాను అందరితో కలిసి మెలిసి ఉంటూ గ్రామ అభివ ృద్ధి తన ద్యేయంగా గ్రామ ప్రజల సహ ృదయాలను నేర్చుకున్న రామక ృషా?రావుకు మళ్ళీ ఒక్కసారి సర్పంచ్ పదవిని ఇస్తే మంగళపర్తి గ్రామం ఎంతో అభివ ృద్ధి చెందుతుంది అని ఉద్దేశంతోనే ఏకగ్రీవంగా ఆయననే సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించుకోవడమే కాకుండా వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఫోరంలా అధ్యక్షులుగా ఆయనను నియమించిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులను అభినందన చేయడం ఎంతో గర్వ కారణమని ఆయన మంగళపర్తి గ్రామానికి సర్పంచి కాకుండా మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా ఎటువంటి సమస్యలు ఉన్న



తమ ద ృష్టికి తీసుకువస్తే తాను కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ ఫోరంలో అధ్యక్షునిగా నిలబడిన ఆయన సర్పంచులకు తగిన న్యాయం చేసే విధంగానే ఉంటానని ఆయన తెలియజేశారు తాను ఎల్లవేళలా మండల పరిధి మంగళపర్తి గ్రామ ప్రజల శ్రేయస్సు కోసమే పాటుపడతారని మంగళపర్తి గ్రామ అభివ ృద్ధి తన ధ్యేయంగా ఉంటానని ఆయన తెలియజేశారు తన వెంట కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు ఎల్లవేళలా ఉండి తనకు సహాయ సహకారాలుగా ఉండాలని పత్రిక ముఖంగా తెలియజేస్తున్నాను తెలిపారు

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456